


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 224, పేజీలు - 09

ఆదివారం, నవంబర్ 19, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కేసీఆర్ చివరి అస్త్రంగా
# తెలంగాణ సెంటిమెంట్




**- బీఆర్ఎస్ జాతీయ పార్టీ అనే సంగతి కేసీఆర్ మర్చిపోతున్నారా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే, ప్రాంతీయ పార్టీలే చక్రం తిప్పుతాయి" ఇటీవలి ఎన్నికల ప్రచార సభల్లో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ చేస్తున్న, చేసిన వ్యాఖ్యల్లో కీలకమైనవి ఇవి. మొదట్లో ఆయన జాతీయ రాజకీయ ప్రస్తావన తీసుకు రాలేదు. కానీ రెండో విడత ప్రచారంలో కేంద్రం వచ్చే ప్రభుత్వం గురించి చెబుతున్నారు. ప్రాంతీయ పార్టీల హవా గురించి చెబుతున్నారు. కేసీఆర్ ప్రాంతీయ పార్టీల గురించి చెప్పినప్పుడల్లా ఎక్కువ మందికి ఒకటే డౌట్ వస్తోంది. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీనా రాష్ట్ర పార్టీనా అనే. తెలంగాణలో సాధించాల్సింది అయిపోయిందని ఇక దేశంలో గుణాత్మక మార్పు తీసుకు రావాలన్న లక్ష్యంతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా ప్రకటించుకున్నారు. కానీ ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో తెలంగాణ సెంటిమెంట్ ను ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**బీఆర్ఎస్ కాదు టీఆర్ఎస్ అన్నట్లుగానే కేసీఆర్ ప్రచారం**

భారత రాష్ట్ర సమితి కాదు మనది తెలంగాణ రాష్ట్ర సమితినే అన్నట్లుగానే బీఆర్ఎస్ ప్రచార వ్యూహం ఉంది. ఒక్క కేసీఆర్ మాత్రమే కాదు బీఆర్ఎస్ ముఖ్య నేతలందరిదీ అదే మాట. ఖానాపూర్ లో కేటీఆర్ ఢిల్లీ నేతలొస్తారు వాళ్లని తరిమికొడతదాం అని పిలుపునిచ్చారు. అంటే పూర్తి స్థాయిలో తెలంగాణలో ప్రాంతీయ సెంటిమెంట్ మీదనే ఆధారపడుతున్నారు. ఢిల్లీ జాతీయ పార్టీలను నమ్మొద్దని వారే చెబుతున్నారు. ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్‌నే గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ ను జాతీయ పార్టీగా మార్చారనే సంగతినే మర్చిపోయినట్లుగా వీరంతా ప్రచారం చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది.

6లో ▶

# గవర్నర్ వర్సెస్ ప్రభుత్వం

**-తిప్పిపంపిన బిల్లులకు అసెంబ్లీ మళ్లీ ఆమోదం**



**చెన్నై (ప్రశ్న న్యూస్)** దేశంలో బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్‌లకు, రాష్ట్ర ప్రభుత్వాలకు అస్సలు పొసగడం లేదు. అసెంబ్లీ తీర్మానం చేసి పంపించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపకుండా పెండింగ్‌లో పెట్టడం తీవ్ర దుమారానికి కారణం అవుతోంది. దీంతో శాసనసభలు ఆమోదం తెలిపిన బిల్లులు కూడా చట్టాలుగా మారడం లేదు. దీంతో ప్రభుత్వానికి, గవర్నర్లకు మధ్య తీవ్ర మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలోనే గతంలో సభ ఆమోదం తెలిపి పంపించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపకుండా కారణం చెప్పకుండా వెనక్కి పంపించడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ తిప్పిపంపిన బిల్లులను ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి మరీ మళ్లీ ఆమోదం కల్పించింది. అసెంబ్లీ తీర్మానం పూర్తయిన బిల్లులకు గవర్నర్ ఆమోదం కల్పించకుండా ఆలస్యం చేస్తున్నారంటూ

6లో ▶

# సకల జనుల సౌభాగ్య తెలంగాణ

**- బీజేపీ మేనిఫెస్టో విడుదల**

- 'మన మోదీ గ్యారెంటీ... బీజేపీ భరోసా' పేరుతో విడుదల
- ప్రజలందరికీ సుపరిపాలన - సమర్థవంతమైన పాలన
- రైతే రాజు, అందరికీ ఆహార భద్రత, నారీ శక్తి సహా పలు అంశాలు
- సరికొత్త విద్యాశ్రీ, వైద్యశ్రీ
- అధికారికంగా తెలంగాణ విమోచన దినం

6లో ▶



## ఓటుకు రూ.10 వేలతో గెలవాలని చూస్తున్నారు

**- కేసీఆర్ పై రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు**



కామారెడ్డి (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఓటుకు రూ.10 వేలు ఇచ్చి గెలవాలని చూస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం భిక్కనూరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ కు మళ్లీ ఓటేస్తే పాముకు పాలు పోసి పెంచినట్లేనని, కేసీఆర్

6లో ▶

# కేసులతో ప్రతిపక్షాల కట్టడి

**- ఏపీ అధికార పార్టీ వ్యూహం మేలేనా.?**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రెండు నెలల కిందటితో పోలిస్తే ఇప్పుడు మౌలికమైన మార్పులు వచ్చాయి. అదేమిటంటే రెండు నెలల కిందట ఎటు వైపు చూసినా టీడీపీ నేతల కార్యక్రమాలు కనిపించేవి. అప్పుడు వైఎస్ఆర్‌సీపీ నేతల హడావుడి పెద్దగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్ష నేతలు తమ కార్యాచరణ అమలు చేయడానికి ఇంకా క్లారిటీ కోసం చూస్తున్నారు. అయితే అధికార పార్టీ మాత్రం వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తోంది. వాటికి ఆదరణ ఎలా ఉందన్న సంగతిని పక్కన పెడితే మొదట సామాజిక సాధికార బస్సు యాత్రలు చేశారు. ఇప్పుడు వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇది పేరుకు ప్రభుత్వ కార్యక్రమం కానీ అసలు మాత్రం వైసీపీ కార్యక్రమమే.



**మహానాడు నుంచి జోరు పెంచిన టీడీపీ - చంద్రబాబు అరెస్టుతో బ్రేక్**

రాజమండ్రిలో నిర్వహించిన మహానాడును సూపర్ సక్సెస్ చేసుకున్న టీడీపీ అక్కడే మినీ మేనిఫెస్టోను ప్రకటించింది. ఆరు ప్రజాకర్షక హామీలను ఇచ్చి గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభించింది. చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల ఆలస్యానికి వ్యతిరేకంగా యుద్ధ భేరీ అని భవిష్యత్ కు గ్యారంటీ

6లో ▶

# కాంగ్రెస్ అలా చేస్తే ముక్కు నేలకు రాస్తా

**- సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు రాగానే ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటెయ్యాలని, రాష్ట్రం తలరాతను మార్చే శక్తి ఒక్క ఓటుకే ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ నియోజకవర్గ పరిధిలోని చేర్యాలలో ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని గమనించాలని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాక ముందు సాగు నీటి, తాగునీటి, కరెంట్ కష్టాలుండేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపి 58 ఏళ్లు గోస పెట్టిందని, ఎంతో పోరాటంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. తాము ఓట్ల కోసం అబద్ధాలు చెప్పమని, 'కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.2 వేల పింఛన్ ఇస్తున్నారా.?' అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.2 వేలు పింఛన్ ఇస్తున్నట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. పదేళ్ల క్రితం తెలంగాణ ఎలా ఉండేదో ప్రజలు ఆలోచించుకోవాలని, అభివృద్ధిలో ఇప్పుడు దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని వివరించారు. అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ కు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**రేవంత్ రెడ్డి కాదు రైఫిల్ రెడ్డి**



రేవంత్ రెడ్డికి ఆయన పార్టీ నేతలే రైఫిల్ రెడ్డి అనే పేరు పెట్టారని, ఆయన రేవంత్ రెడ్డి కాదని, రైఫిల్ రెడ్డి అని సీఎం కేసీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి ఉద్యమకారులపై తుపాకులు ఎక్కుపెట్టి తిరిగారని, ఉమ్మడి ఏపీలో ఆంధ్రోళ్ల బూట్లు మోశారని మండిపడ్డారు. ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. '50 ఏళ్లలో కాంగ్రెస్ వాళ్లు ఎన్ని వాగ్ధానాలు చేసి విస్మరించారో మనం చూడలేదా.? రైతులు ఆత్మహత్యలు చేసుకునే

6లో ▶

# బీజేపీ పతనానికి ఈటలే కారణం

- ఈటలపై విజయశాంతి సంచలన కామెంట్లు.?
- బీజేపీ నేతలపై విజయశాంతి సంచలన ఆరోపణలు
- ఈటల రాజేందర్ మీద పరోక్ష విమర్శలు
- బీఆర్ఎస్, బీజేపీ ఏకమయ్యాయంటూ కామెంట్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి అలియాస్ రాములమ్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈటల రాజేందర్‌తో పాటు బండి సంజయ్ మార్పు, బీజేపీ పతనం లాంటి అంశాలపై కీలక కామెంట్లు చేశారు విజయశాంతి. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత మొదటిసారి గాంధీభవన్‌కు వచ్చిన విజయశాంతి సంచలన కామెంట్లు చేశారు. కేసీఆర్ నాటిన విత్తనమే మొక్కగా మారి బీజేపీ పతనానికి కారణమైందంటూ. ఈటల రాజేందర్ మీద విజయశాంతి పరోక్ష విమర్శలు చేశారు. ఆయన పార్టీలో చేరినప్పటి నుంచే కీలక నేతలంతా పార్టీని వీడారని అప్పటి నుంచే పతనం మొదలైందని చెప్పుకొచ్చారు. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ని మార్చాలంటూ ఢిల్లీకి వెళ్లి చాలా సార్లు

6లో ▶

# భారీగా నగదు పట్టివేత

**- 6 కార్లలో రూ.6.50 కోట్లు స్వాధీనం**

6లో ▶




# ధరణి రద్దు చేస్తే పట్వారీ వ్యవస్థ

**- కాంగ్రెస్ హామీలు పాత సీసాలో కొత్త సారాలా ఉన్నాయి**

**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ధరణి' పోర్టల్ ఎత్తేసి పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని చూస్తోందని, దీంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పవని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కామారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. రైతన్నకు భరోసా బీఆర్ఎస్ పార్టీ అని, ధరణి కావాలా? పట్వారీ వ్యవస్థ కావాలా? అనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని, తెలంగాణ దేశంలోనే అన్ని రంగాల్లో

6లో ▶



# బీజేపీని చూస్తే కేసీఆర్‌కు భయం



**- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరుగురు సీఎంలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు ఇచ్చిందని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే ఆరుగురు ముఖ్యమంత్రులు ఉంటారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. శనివారం ఆయన భైంసాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కర్ణాటకలో ఇచ్చిన 5 హామీలనే నెరవేర్చలేకపోతోందన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్లకుండా ఉంటారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్

5లో ▶

## బిజెపి జనగాం అభ్యర్థి ఆరుట్ల దష్మంత్ రెడ్డిని కలిసిన ఎస్ ఆర్ ఇన్ఫ్రా డైరెక్టర్ రవికుమార్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమానికి దేశమంతా ప్రశంసిస్తుందని, బిజెపి గెలుపు ఖాయమని బిజెపి జనగాం అభ్యర్థి ఆరుట్ల దష్మంత్ రెడ్డి తెలిపారు.అయితే ఆయనను ఎస్ ఆర్ ఇన్ఫ్రా డైరెక్టర్ ఎం. రవికుమార్ తో పాటు పి. సాయిబాబా, శ్రీనివాస్, రవికుమార్ యాదవ్, ఉప్పల శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సందర్భంగా అక్కడి ప్రజా ఆదరణను అడిగి తెలుసుకున్నారు.

## వ్యక్తిగతం నుంచి వ్యవస్థగా మార్చడమే రావిశాస్త్రి రచనల ఉద్దేశ్యం

**- ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్య**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ప్రజలు సమాజంలో ఆత్మన్యూనతతోను, పిరికితనంతోను బతికేలా చేయడంలో ఆధిపత్య భావజాలమే ప్రధాన కారణమని, దాన్ని పోగొట్టుకోవాలంటే ఒంటరితనంతో జీవించడం కంటే వ్యక్తిగా కంటే వ్యవస్థగా జీవించడం వల్లనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ప్రబోధించడమే లక్ష్యంగా రావిశాస్త్రి తన రచనలన్నింటినీ కొనసాగించారని హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎం.ఏ.తెలుగు విద్యార్థుల అధ్యయనంలో భాగంగా శనివారం జరిగిన రావిశాస్త్రి 'అల్పజీవి' నవల: విద్యార్థి సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అల్పజీవి నవల ద్వారా రావిశాస్త్రి రచనాశిల్పం, వస్తువు, పాత్రలు, మనస్తత్వ చిత్రణ, నామౌచిత్యం, భావజాలం వంటి అనేక కోణాల్లో పత్రాలు సమర్పించవచ్చని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. నన్నయ్య, పాల్కురికి సోమన, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పెద్దన, శ్రీకృష్ణ దేవరాయలు, మొల్ల, కాళోజీ మొదలైన పేర్లతో వివిధ గ్రూపులుగా వర్గీకరించుకొని విద్యార్థులు సదస్సులో పత్రాలు సమర్పించారు. అశ్విని, దుర్గాభవాని, నవ్య, శాంతా సిన్హానివేదిత, శ్రీలత, రమేష్, వెంకటాద్రి, అనిల్, తేజేశ్వరరావు, కుమార్ రాజా, అంజి,రాకేష్ తదితరులు పత్రాలు సమర్పించారు. సదస్సు నిర్వహణ, పత్రసమర్పణ, సమయపాలన, చర్చలు చేయడం, ప్రశ్నలు, దానికి చెప్పే వివరణలు, సమాధానాలు వంటి అనేక అంశాలను ఈ సదస్సు వల్ల తెలుసుకోగరిగామని విద్యార్థులు పేర్కొన్నారు. ఇటువంటి సదస్సులు తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తాయని, తమలో ఆత్మవిశ్వాసం కలిగిస్తాయనీ, విస్తృతమైన అధ్యయనాసక్తిని కలిగిస్తాయని సదస్సులో పాల్గొన్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

## శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కె మా మద్దతు

**- శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కు మద్దతుగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో క్రిస్టియన్స్ కోసం అనేక కార్యక్రమాలు చేస్తునమన్నారు. 6కోట్ల నిధులతో హిందూ, క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల నిర్మాణం చేపట్టమని తెలిపారు.ప్రతి చర్చికు క్రిస్మస్ గిఫ్ట్ అందించామని ప్రభుత్వ స్థలాలు కబ్జాలు కాకుండా ప్రత్యేక శ్రద్ద తీసుకున్నమన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిటీ భవనాలు కట్టిస్తామని ప్రతి డివిజన్ లో చర్చి అభివృద్ధి కోసం పూర్తి సహాయా సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు

**- స్వంత గూటికి చేరిన యాదగౌడ్**

**- ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే**

**- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాదగౌడ్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు, పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ రోజు యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని చాలా సంతోషకరమైన విషయంఅని, చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, జనరల్ సెక్రటరీ చింత కింది రవీందర్ గౌడ్ , నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి సంక్షేమం

**- బండారి లక్ష్మారెడ్డి**

**- కారు గుర్తుకు ఓటు వేసి బి ఎల్ ఆర్ ని గెలిపించండి**

**- కార్పొరేటర్ బన్నాల గీతా**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్లోని అంబేద్కర్ నగర్, ఇందిరానగర్ కళ్యాణ్ పురి సీతారామ కాలనీ, జహీర్ నగర్ తదితర కాలనీలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



ముదిరాజ్ మరియు డివిజన్ మహిళా నాయకురాల తో కలిసి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి విజయ తిలకం దిద్ది మంగళ హారతి తో విజయం సాధించాలని కోరుతూ పాదయాత్రకు కొనసాగారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గడపగడపకు వెళ్లి ఓటు అభ్యర్థన చేశారు, కారు గుర్తుకు ఓటు వేసి వారిని బలపరచాల్సిందిగా కోరారు.

బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లిన మాకు కేసీఆర్ పథకం అందిందని, మాకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా లబ్ధి చేకూరిందని, మాకు బండారి లక్ష్మారెడ్డి ట్రస్టు ద్వారా ఎంతో సహాయం పొందామని మేము కెసిఆర్ వెంటే ఉంటామని కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు ఎంతో ఆప్యాయంగా స్వాగతిస్తున్నారని తెలిపారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండాలని, ప్రజలకు 24 గంటల కరెంటు మరియు కొరత లేని మంచినీళ్లు అందాలంటే కెసిఆర్ తోటే సాధ్యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన మంథని పోలీసులు.





మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో కేంద్ర రిజర్వ్ బలగాలు, రాష్ట్ర పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు సుమారు 200 మంది పోలీసులతో పట్టణంలోని పురవీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాసరావు, మంథని సీఐ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలు తమ ఓటు హక్కును శాంతి యుతంగా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవలని కోరారు. ప్రజల్లో మనో ధైర్యం కల్పించడానికి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అభ్యర్థులు ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద నిరంతరం తనిఖీ నిర్వహిస్తూ, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ కాస్తు ఎన్నికలను సజావుగా జరిపించేందుకు పోలీసు బలగాలు పనిచేస్తాయని ఆయన తెలిపారు.

## కారు గాలికి ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతిపక్షాలు ఆగం

**: రాగిడి లక్ష్మారెడ్డి**

**బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై భారీ చేరికలు**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్, శాంతినగర్ కు చెందిన గణేష్ వారి అనుచర గణం కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, నుండి యువత సుమారు 150 మంది కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మి, ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ,అరటికాయల భాస్కర్,ఆకుల మహేందర్, మేకల మధుసూదన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, అన్య బాలకృష్ణ , అధ్వర్యంలో యువత, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, బండారి లక్ష్మారెడ్డి కి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాకతీయ సహకార శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ యాకుబ్ నాయక్ కు సత్కారం

**సహకార సంస్థ కృషి అభినందనీయమన్న రాజేష్ ఖన్నా గంగపుత్ర**



హన్మకొండ ( ప్రశ్న న్యూస్ )కాకతీయ సహకార శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ యాకుబ్ నాయక్ ను 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర సత్కరించారు. ఈ మేరకు హనుమకొండలోని కాకతీయ సహకార శిక్షణ సంస్థ కార్యాలయంలో శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ యాకుబ్ నాయక్ ను రాజేష్ ఖన్నా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అన్ని రకాల సహకార సంఘాల్లో ఉన్న సభ్యులకు సంఘాన్ని ఎలా నడుపుకోవాలో కాకతీయ సహకార శిక్షణ సంస్థ ద్వారా సహకార విద్యా భోధన వర్క్ షాప్ సెమినార్లు నిర్వహిస్తూ సహకార సంఘాల అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాకతీయ సహకార శిక్షణ సంస్థ అధ్యాపకులు రాజయ్య, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

## నా జీవితం మి సేవకే అంకితం. బాజిరెడ్డి



ద ర్పల్లి (ప్ర శ్నన్యూస్ ) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల్ వాడి, మద్దుల్ తండ, హౌన్నజి పెట్, కోటల్పల్లి గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బాజిరెడ్డి గోవర్ధన్ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసాం ఇంకా ఏమైనా మిగిలి ఉంటే కూడా వాటిని కచ్చితంగా పూర్తి చేస్తామని అన్నారు. వాడి గ్రామంలో కమ్యూనిటీ హాల్ అడుగుతున్నారు దాన్ని కూడా నేను ఇస్తానని హామీ ఇచ్చారు. దళిత బంధు కొందరికి ఇవ్వడం జరిగింది ఇంకా మూడువేల దళిత బంధు స్కీములు అడిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తానన్నారు. ప్రతి ఒక్కరికి దళిత బంధు అందేలాగా చూస్తానని అన్నాను మీరు ఇప్పుడు ఓటేసి గెలిపిస్తే నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మంత్రిని కూడా అవుతాను కాబట్టి ఉట్టిగానే ఇవ్వలేని హామీలు ప్రకటించి కాంగ్రెస్ ప్రజల్ని అయోమయంలో వేస్తుంది అందుకని కాంగ్రెస్ బిజెపిలను నమ్మొద్దు టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి వాడి గ్రామంలో టిఆర్ఎస్ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విస్తృత ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో దర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైపాల్ యాదవ్, వాడి గ్రామ సర్పంచ్ రో%శీ%డ్ల భాగవ, గంగారెడ్డి,కోటాలపల్లి సర్పంచ్,సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద అనాథ యువతకి ఆర్థిక సాయం

రాయికల్ (ప్రశ్న న్యూస్) రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్యా అనే యువతి వివాహానికి ఖర్చుల నిమిత్తంఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. సందర్భంగా యువతి బంధువు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అమ్మ నాన్న మరణించడంతో అనాథగా పేదరికంలో ఉన్న యువతి కి స్వచ్ఛందంగా ఎలాంటి లాంఛనాలు లేకుండా వివాహం చేసుకుంటానని ఓ యువకుడు ముందుకు రావడంతో పెళ్లి చేయ నిర్ణయించామనివివాహ ఖర్చుల నిమిత్తం దాతల ఆర్థిక సహాయం కోరి ఉన్నామని మానవత్వంతో దాతల పెండ్లి ఖర్చుకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

స్పందించి సహాయం చేసిన ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలోకడ కుంట్ల జగదీశ్వర్, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి , ఇమ్మడి విజయ్, కళ్ళెం శ్రీనివాస్, యాచమనేని రాజు,



కిరణ్ రావు, పురాణం సురేష్, రాము, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో కారు గుర్తును గెలిపించండి

**: బంగారి సుభాష్ బెస్త**

**లండన్ నుంచి కోరుకంటి చందర్ విజయాన్ని ఆకాంక్షించిన ఎన్ఆర్ఐ**

**గంగపుత్రులంతా బీఆర్ఎస్ పక్షానే ఉన్నామని వెల్లడి**

**తమకు న్యాయం చేసే వారిని గెలిపించుకుంటామని స్పష్టం**

(తేజ వ్యాసు బెస్త- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)





పెద్దపల్లి జిల్లాలోని రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరుకంటి చందర్ బరిలో నిలిచారు. ఈ మేరకు రామగుండం కార్పోరేషన్ గంగపుత్ర సంఘం సంపూర్ణ మద్దతు ఇప్పటికే ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం తాజా మాజీ ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ బంగారి సుభాష్ బెస్త స్పందించారు. ఈ క్రమంలోనే తమ సంఘం బీఆర్ఎస్ అభ్యర్థి, కోరుకంటి చందర్ ను గెలిపించుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

### చందర్ గెలుపు కోసం కదం తొక్కిన గంగపుత్రులు..

సంఘంలోని పెద్ద మనుషులు బంగారి రాజయ్య బెస్త, జక్కనబోయిన రాజయ్య బెస్త, పాక ద్యావిడేసం బెస్తతో పాటు యువ నాయకత్వం సంఘం ప్రెసిడెంట్ రావకట్ల సాంబమూర్తి బెస్త, ఉపాధ్యక్షులు జీడుల సురేష్ బెస్త, మాదరబోయిన కిరణ్ కుమార్ బెస్తతో పాటు కార్యవర్గ సభ్యులు నిత్యం కోరుకంటికి అండగా ఉంటున్నారన్నారు. మరోవైపు గంగపుత్ర మహిళా నాయకత్వం తాడబోయిన శ్యామల బెస్త, ఏర్వ సునీత బెస్త, సుజాత బెస్త తదితర మహిళలంతా పెద్ద ఎత్తున తమ తమ డివిజన్లలో చందర్ తరఫున ప్రచారం చేస్తున్నారన్నారు.

### 20 వేలకుపైగా గంగపుత్రుల ఓట్లు..

రామగుండం కార్పొరేషన్ గంగపుత్ర సంఘం పరిధిలో ఉన్న దాదాపు 20వేలకుపైగా గంగపుత్రులు కోరుకంటి చందర్ వైపే నిలబడ్డారని సుభాష్ చెప్పారు. ఈసారి కూడా రామగుండం ఎమ్మెల్యేగా మరోసారి కోరుకంటి గెలవనున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కుల సంఘాలను, ఆయా ప్రజానీకాన్ని ఆదుకునే నాయకులకే తమ మద్దతు ఉంటుందని, ఈ సందర్భంగా కోరుకంటి చందర్ తోనే గంగపుత్రులకు న్యాయం జరుగుతుందని సుభాష్ అభిప్రాయపడ్డారు. ఎంతటి ప్రజాప్రతినిధి అయినా కొన్ని పొరపాట్లు సహజమని, కోరుకంటి చందర్ తొలి హయాంలో ఎక్కడైనా కొన్ని పొరపాట్లు జరిగినా, ఆయా కుల సంఘాల ప్రజలు అసంతృప్తికి గురైనా, అన్నీ ఒక్కటిగా ముందుకుసాగుతామన్నారు. ఈ మేరకు తెలంగాణ కోసం జైలు పాలైన కోరుకంటి చందర్ మీద గులుగుడు గులుగుడే, ఓటు గుద్దుడు గుద్దుడేనన్నారు.

### 2 నెలల కింద లండన్ వెళ్లిన సుభాష్..

ఇంగ్లాండ్ రాజధాని లండన్ నగరంలో ఉన్నత విద్య అభ్యసించిన సుభాష్, మాతృభూమికి సేవా చేయాలనే ఉద్దేశంతో స్వదేశానికి తిరిగివచ్చి గోదావరిఖనిలో స్థిరపడ్డారు. కొన్నేళ్ల స్థానికంగా ఉంటూ సమాజ అభివృద్ధికి, గంగపుత్రుల కోసం నిరంతరం పరితపించారు. ఈ మేరకు సంఘంలో జరిగిన ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించారు. అనంతరం రామగుండం కార్పోరేషన్ గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, పెద్దపల్లి జిల్లాలోనే గంగపుత్ర సంఘాన్ని తిరుగులేని శక్తిగా నిలబెట్టారు.

### ఎక్కడున్నా మనసంతా ప్రజలపైనే..

కొన్ని నెలల కిందట లండన్ కౌన్సిల్ నుంచి అత్యవసర పిలుపు రావడంతో అక్కడ విధులు నిర్వర్తించేందుకు వెళ్లారు. ఈ క్రమంలోనే విదేశాల్లో ఉన్నా సుభాష్ మనసంతా సొంత ప్రజల మీదే ఉంది. అక్కడ్నుంచే రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరుకంటి చందర్ ను తాను బలపర్చుతున్నట్లు స్పష్టం చేశారు.

### చందర్ గెలిస్తేనే రామగుండానికి తోడు నీడ..

ఆయన గెలిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు అండగా, తోడు నీడగా ఉంటారన్నారు. రామగుండం మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు సక్రమంగా అందరికీ రావాలన్నా చందర్ గెలుపు అవసరమని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గంలోని గంగపుత్రులంతా బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటేసి చందర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వస్తాం బండి

**బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మహిళలు ఇస్తే పుస్తెలు మెట్టెలు అమ్ముకోవలసిందే బండిరమేష్**

**కేసీఆర్ చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారు**

**అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం బండి రమేష్**

**ప్రజా సమస్యలను తీర్చేలా కాంగ్రెస్ మేనిఫెస్టో**

**సంపన్న వర్గాలు,కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి.బండి రమేష్**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** బిఆరెఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలు పుస్తెలు అమ్ముకోవాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ సూచించారు. చెట్టు పేరు చెప్పుకొని సీఎం కేసీఆర్ కాయల అమ్ముకున్న చందంగా ఆయన పరిపాలనని ఉందని ఎద్దేవా చేశారు.అల్లాపుర్ డివిజన్ గాయత్రి నగర్ తులసి నగర్ లక్ష్మి నగర్ బోరబండ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ కుటుంబాలు బీఆర్ఎస్ హయాంలో నియంతా పాలనా కొనసాగుతోందని, ఇక మేము భరించలేము, మేము సైతం అంటూ కాంగ్రెస్ బాటలో నడిస్తాం,గేటెడ్ కమ్యూనిటీల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని స్థానిక ఓటర్లు తెలిపారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అడుగులో అడుగువేసి విజయానికి దోహద పడతామన్నారు.

### సోనియా చొరవ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు



తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తల్లిగా మిగిలిన సోనియా గాంధీ చొరవ,కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలు ,మేనిఫెస్టోతో పాటు ఇతర అంశాలు కాంగ్రెస్ అధికారం లోకి తీసుకువచ్చేందుకు కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.మరో వైపు స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.హైదరాబాద్ అభివృద్ధి అంటే వర్షం వస్తే ఇండ్లు మునగడం, నాలాలలో పడి ప్రాణాలు కోల్పోవడం, పిల్లలను వీధి కుక్కలు వెంటాడి ప్రాణాలుతీయడం,చెరువులను కబ్జా చేయడమేనాని ప్రశ్నించారు. డ్రోన్ వలే ఎక్కడ ఏ ప్రభుత్వ భూములు ఉన్నయో తెలుసుకొని అస్మదీయులతో కబ్జాలకు పాల్పడడంమేకాకుండా, ఖాళీ భూములపై కన్నేసి కబ్జాలు చేయడానికేనా ? ప్రజలు మిమ్ములను నమ్మి పదేండ్లు పాలించే అవకాశం ఇచ్చిందని కేసీఆర్ ను ప్రశ్నించారు. టాక్సి రూపంగా, పెనాల్టీ మీకు చెల్లించిన రుసుము ఎంత ?మీరు వారికీ కల్పించిన మౌలిక వసుతులు? వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంట్లో నుండి బయటికి వస్తే ట్రాఫిక్ సమస్యలు,ఇంట్లో కీ వెళ్ళతే మౌలిక వసతులు లేవని,నగరజీవి చెల్లించిన పన్నుల రూపంగా చెల్లించిన రుసుముతో తెలంగాణలో కేసీర్ ప్రభుత్వం,అటు దేశములో మోదీ దోసుకుంటునారని అపించారు. బీజేపీ బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందంని పసిగట్టిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నారని స్పష్టం చేశారు.ప్రజల నమ్మకానికి నేను వమ్ము చెయ్యనని హామీ ఇచ్చారు.వివిధ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ సత్యం శ్రీ రంగం, సీనియర్ నాయకులు గోట్టు ముక్కల వెంకటేశ్వరావు తుము వేణు,విఠల్ రెడ్డి పలువురు నాయకులు ప్రచారం చేశారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన అల్లాపూర్ డివిజన్ మైనారిటీలు.

అల్లాపూర్ డివిజన్ నుండి అబ్దుల్ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ యువకులు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ చెప్పిన ఆరు గ్యారెంటీలనుతుచతప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, కూకట్పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. సోనియాగాంధీ చెప్పిన ఆరు గ్యారంటీలకు ప్రజలు (యువత) ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, మహిళా అధ్యక్షరాలు భారతమ్మ యూత్ ప్రెసిడెంట్ పల్లపు వేణు కనకయ్య, రమేష్, శ్రీనివాస్, భాస్కర్, నవీన్, అబ్దుల్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సిద్ధిక్, ముక్తార్, మోహిన్, అన్వర్, అజీమ్, ఖలీల్, ఆసిఫ్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, ఖాదర్, మార్టిన్ ఇమ్రాన్, అహమ్మద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేము శత్రువులం కాము

**దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట మండలం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు.నేను బయట అయితే మాట్లాడతాను కాని నన్ను పెంచిన వాళ్ళ ముందు మాట్లాడాలి అంటే కొంచెం కష్టమే. టిడిపి జెండా జన్మనిచ్చింది. పామ్ ఆయిల్ మొక్క నాటింది మొదటిగా ఎన్టీ రామారావే. నన్ను మొదటి సరిగా నాకు అవకాశం ఇచ్చి నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. రాష్ట్రము విడిపోయినప్పుడే అనుకున్నాం మనకు ఈ పరిస్థితి వస్తుందని. 5 మండలాల ప్రజలు ప్రతి మండలానికి నేను అభివృద్ధి చేసాను. మేము శత్రువులం కాదు ప్రత్యర్థులం మాత్రమే అందుకే గ్రామ స్థాయి కార్యకర్త నుండి అందరు నన్ను పొంగులేటిని కాంగ్రెస్ పార్టీ లోకి రమ్మని ఆహ్వానించారని అన్నారు.40 సంవత్సరాలుగా మేమిద్దరం ఎలా అభివృద్ధి చేసామో అలాగే అభివృద్ధి చేస్తాం. ఏ గ్రామానికి ఏమి కావాలో మీకన్నా మాకే ఎక్కువ తెలుసు. మేము మీ మనుషులం ఇన్ని రోజులు రాజకీయాల్లో బ్రతికి ఉన్నాం అంటే కేవలం మీ వల్లే. మమ్మల్ని ఎలా ఆధారించారో అలాగే జారే ని కూడా ఆదరించాలని కోరుకుంటున్నాం. పామ్ ఆయిల్ రేటు కాని నర్సరీ లకు ఉన్న సమస్యలు కాని రాహుల్ గాంధీ తో మాట్లాడి అన్ని సమస్యలు తీరుస్తా అని మాటిస్తున్నా. ఇందిరా గాంధీ తుపాకీ తూటలకు బలి అయ్యారు రాజీవ్ గాంధీ బాంబు దాడిలో బలి అయ్యారు. టక్కు టమారా విద్యలు చుపె వారికి దూరంగా ఉండాలి. రాహుల్ కి ప్రధానమంత్రి గా అవకాశం వచ్చిన తీసుకోకుండా వేరే వారికి ఇచ్చారు.మేము ఎప్పటికి శత్రువులం కాదు కేవలం ప్రత్యర్థులం మాత్రమే. సత్తుపల్లి అశ్వారావుపేట నియోజలవర్గాలు అంటే మంచి మనసు తెలివి అన్నదమ్ముల వలే కలిసిమెలిసి ఉన్నాం. నియోజకవర్గానికి ఏ కష్టం వచ్చిన మేము ఇద్దరం ఉన్నాం జారే ని మీరు గెలిపించండి మిమ్మల్ని మేము చూసుకుంటాం. 40 సంవత్సరాలు నేను ఉప్పు కారం తినే వ్యక్తినే మీరు జారే ని గెలిపించండి మేమున్నాం. మీకోసం మీ అభివృద్ధి కోసం మేమున్నాం. రాహుల్ గాంధీ గారి నాయకత్వం లో పామాయిల్ రైతు తల ఎత్తుకు తిరిగేలా చేస్తా. అన్నీ పార్టీ లు ఇప్పుడు కాంగ్రెస్ తో జత కట్టాయి. భర్తను, అత్తను కోల్పోయినా కూడా వెనకడుగు వేయకుండా సోనియా నిలబడింది. రాష్ట్రాన్ని దోచుకునే వారిని తిప్పి కొడదామని అన్నారు.

# కూకట్ పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్ది ప్రచారం

**శేరిలింగంపల్లి** గత తొమ్మిదిన్నరేళ్లు గా తాము చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తమకు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయని శేరిలింగంపల్లి టిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఆయన నియోజకవర్గ పరిధిలోని కూకట్పల్లి డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో వెంట రాగా డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వ్యక్తిగతంగా కలుస్తూ తమకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా గాంధీ కోరుతున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భారీ మెజార్టీతో తమ విజయం ముందే ఖరారు అయిందని అయినా ఓటర్లను కలవాల్సిన బాధ్యత ఉంది కనుక కలుస్తున్నానన్నారు.

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు...

**- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మంత్రి శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శనివారం జరిగిన కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం లో మంత్రి పాల్గొన్నారు.

నేడు అధికారంలో ఉన్నామని వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదు. అమీర్ పేట లో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎనన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం. 1994 లో నాటిన మొక్క తలసాని శ్రీనివాస్ యాదవ్ నేడు వృక్షం గా అభివృద్ధి చెందింది. నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన మహనీయులు ఎన్టీఆర్ ను ఎప్పుడు మరువనని అన్నారు.

# పురమల్ల గెలుపు ఆపలేరు

**- బావుపేటలో బారులు తీరిన గ్రామస్తులు**

**- శీనన్న కు ఘన స్వాగతం**

**కరీంనగర్ :** కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ గెలుపును ఎవరూ ఆపలేరని బావుపేట గ్రామస్తులు ముక్త కంఠంతో హామీ ఇచ్చారు. శీనన్న గెలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పురమల్ల శ్రీనివాస్ విస్తృతంగా . నియోజకవర్గం లో పర్యటిస్తున్నారు. బావుపేట ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. మహిళల నృత్యాలతో ఉర్రూతలూగించారు. గడప గడప కు, ఇంటింటికీ ప్రచారం చేపట్టారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన యొక్క జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ప్రజల సేవే తన జీవిత లక్ష్యంగా ముందకు వెళుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కార్యదర్శి దుర్గం అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి చంద్రయ్య, ఎాఅ సెల్ నాయకులు దావ ప్రభాకర్,కనుముల కొమురయ్య,కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వీఆర్ఏలకు వెంటనే జీతాలు విడుదల చేయాలి

**- జీతాలు లేక వీఆర్ఏలు ఆత్మహత్యలు చేసుకుంటున్నఉద్యోగులు**

**- జీతాలు విడుదల చేయకపోవడం దుర్మార్గం**

**- జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్**

**గద్వాల** వీఆర్ఏలను రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఇతర డిపార్ట్మెంటులకు సర్దుబాటు చేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు నాలుగైదు నెలలు కావస్తా ఉన్న జీతాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ అన్నారు. శనివారం గద్వాల లో మీడియా తో మాట్లాడుతూ జీతాలు లేక కుటుంబాన్ని పోషణకు మరియు ప్రతిరోజు ఆఫీసులకు వెళ్ళుటకు చార్జీలకు డబ్బులు లేక కూడా కొందరు వీఆర్ఏలు తెలంగాణ వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంతున్నర్ని ఆందోళన వ్యక్తం చేసారు. కొందరైతే మరికొందరు అప్పులు తీసుకొని జీతాలు లేక తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని తట్టే మహేష్ ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబమే అని ఆ కుటుంబానికి పెద్ద సీఎం కేసీఆర్ అని కల్వకుంట్ల తారక రామారావు అన్నారు కదా అని గుర్తు చేస్తూ మరి నాలుగైదు నెలలుగా ఈ వీఆర్ఏలకు జీతాలు లేక ఇబ్బందులు పడతా ఉంటే తెలంగాణకు పెద్ద దిక్కు అయినటువంటి సీఎం కేసీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వానికి వీఆర్ఏలపైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే వీఆర్ఏలకు జీతాలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ఏఈ డి ఈ, అదే విధంగా కలెక్టర్ స్పందించి వాళ్లకు ఐడి నెంబర్ ఇవ్వగలరని తట్టే మహేష్ డిమాండ్ చేశారు.

# కొత్త బిచ్చగాళ్లను నమ్మకండి

**దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ భూత్ కమిటీ సమావేశం లో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ తదితరులు పాల్గోన్నారు.పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మనకి ఓటు పడే ఏ ఒక్క అవకాశం వదలద్దు. పాత కాంగ్రెస్ వారితో ఐక్యత తో ముందుకు వెళదాం. బులెట్ దిగిందా లేదా అనేది చూపిద్దాం. జోరేడ్ల బండిలా తుమ్మల, నేను మీకు వుంటాము.కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరి కష్టంలోను మా ప్రతినిధిగా జారేని నిలబెడుతున్నామని అన్నారు. ప్రత్యర్థులు గుండెనొప్పి అని పడిపోయి ఓట్ల కోసం నాటకాలు ఆడచ్చు ..ఏది నమ్మద్దు. బూత్ స్థాయిలో ప్రతి యాభై కుటుంబాలకు ఒక్కో ఏజెంట్ కష్టపడాలి. మ్యాజిక్ ఫిగర్ 60 లో మొదటిది అశ్వారావుపేట. మేము ఇరువురం కాంగ్రెస్ పార్టీ లో లేనపుడు కాంగ్రెస్ జెండా మోసి పార్టీ ని ముందుకు నడిపించిన మి అందరికీ ధన్యవాదాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరితే ఇబ్బందులు వుంటాయని ముందే తెలుసు. అయినా నిస్వార్థంగా ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చాం. రాష్ట్రంలో కొద్ది మంది స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ మారినవారిని వదిలేయండి. డిసెంబర్ 9 కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే అందరికీ పదవులు వస్తాయి. కొత్త బిచ్చగాళ్ల మాటలు పట్టించుకోవద్దు. తుమ్మల, నేను ఇద్దరం ఒక్కటే. ఏఐసీసీ నుండి ఎవరో ఒకరిని తీసుకువస్తాం. మీకు అందుబాటులోనే వుంటామని అన్నారు. డబ్బు, అధికార మదంతో వున్న అధికార పార్టీ, ఆ పార్టీ నాయకుల పప్పులు ఇక వుడకవు. మనకి డబ్బు, పదవులు లేవు కానీ మన ప్రజా బలం ముందు ఏది నిలవదు. ప్రతి ఒక్కరూ ఒక తుమ్మల, ఒక పొంగులేటి లా ప్రచారం చేసి జారే అదినారాయణను ని గెలిపించండని అన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిలు దొందు దొందే....

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీల అమలులో విఫలం**

**- 1000 కోట్లతో అభివృద్ధి చేస్తానంటే వద్దన్నమా...?**

**- హుజురాబాద్ కు ఈటెల చేసింది ఏమీ లేదు**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్....**

**హుజురాబాద్ :** బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు దొందు దొందేనని, టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని, బిజెపికి వేస్తే బిఆర్ఎస్ కు ఓటు వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట, వెంకట్రావుపల్లి, సిర్సపల్లి, రాంపూర్, జూపాక, బోత్తలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులకు హామీల అమలు చేస్తామని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే వ్యా సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వసతులు లేవని, తనను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో డిజిటల్ లైబ్రరీలతోపాటు స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్నా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఎవరు ఆపారని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటెల రాజేందర్ ను గెలిపిస్తూ వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్ కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లు గడుస్తున్న హుజురాబాద్ కు చేయలేదని, కనీసం తన సొంత మండలమైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటెల రాజేందర్ ఉన్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి ఓటు వేస్తే బిఆర్ఎస్ కు వేసినట్టేనని, బిఆర్ఎస్ కు వేస్తే బిజెపికి వేసినట్లేనని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ లో రౌడీయిజం పెరిగిపోయిందని అన్నారు. వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వ్యాపారులకు స్వేచ్ఛ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వ్యాపారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశ్రమలను తీసుకువచ్చి ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. వ్యాపారులెవరు అధైర్య పడవద్దని హుజురాబాద్ నియోజకవర్గం లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధి తోపాటు హుజూరాబాద్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఎస్పి అధ్యక్షుడు బండారి సదానందం. కూరపాటి రామచంద్రం.జూపాక గ్రామంలో వార్డ్ మెంబర్లు తాళ్లపల్లి. రాజేందర్ పంజాల సురేందర్ . తాళ్లపల్లి ఎల్లయ్య. మునిగాల కరుణ ఆనందం. బోనగిరి కవిత రమేష్. బొత్తలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ సుంకరి స్వరూప చొక్కారెడ్డి లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్,పిసిసి నెంబర్ పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు తిప్పారపు సంపత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షురాలు లావణ్య తోపాటు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల దుస్థితిపై ఆందోళన

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించిన తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ.. కలిసి కార్యాచరణ రూపొందించుకున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ప్రారంభించాయి. అందులో భాగంగా టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి పోరాట కార్యాచరణలో భాగంగా శని, ఆదివారం రోడ్ల పరిస్థితిపై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు ప్రారంభించాయి. రెండ్రోజులపాటు ఆందోళన చేపట్టాలని నిర్ణయించాయి.. ఇందులో భాగంగా ధ్వంసమైన రోడ్ల వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించడం, అధికారులకు రోడ్ల దుస్థితిపై వినతి పత్రాలు అందించడం చేస్తున్నాయి. పలుచోట్ల టీడీపీ , జనేసన నేతలు కలిసి ఆందోళనలు చేశారు. ప్రజా సమస్యలపై ఉమ్మడిగా కదిలితే ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని ఈ ఆలోచన చేశామని, వరుస క్రమంలో వివిధ సమస్యలపై ఆందోళనలు చేపడతామని ఆయా పార్టీల వర్గాలు తెలిపాయి. గుంతలు పడ్డ రోడ్లు.. ప్రభుత్వ నిర్లక్ష్యం.. ప్రజలు పడుతోన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ సోషల్ మీడియా క్యాంపెయిన్ కూడా చేయాలని నిర్ణయించారు.. హ్యాష్ ట్యాగులతో సోషల్ మీడియా వేదికగా టీడీపీ ? జనసేన ప్రచారం చేస్తున్నారు. రెండు పార్టీల శ్రేణులు ఐకమత్యంతో కలిసి పనిచేసేలా ఉమ్మడి ఆందోళనలకు నాయకత్వాలు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. . కాగా, ఇప్పటికే రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశాలతో పాటు.. నియోజకవర్గాల స్థాయిలోనూ టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడి సమావేశాలు నిర్వహించి ప్రజాపోరాటాలపై నిర్ణయం తీసుకుంది.

# పోర్టు నిర్మాణం 25 నెలలో పూర్తి చేస్తాం.. పోర్ట్ ఎండి మేకతోటి దయాసాగర్

**మచిలీపట్నం** మచిలీపట్నం వాసుల చిరకాల కోరిక అటువంటి నిర్మా ణం స్థానిక శాసనసభ సభ్యులు పేర్ని నాని సహకారం తో నిర్మాణం శరవేగంగా గా జరుగుతోంద ని పోర్ట్ ఎండి మేకతోటి దయాసాగర్ తెలిపారు.2025 అక్టోబర్ నాటికి పోర్ట్ పనులు పూర్తవుతాయని తెలిపారు. నార్త్ బ్రేక్ వాటర్ పనులు పూర్తయ్యా యని సౌత్ బ్రేక్ వాటర్ పనులు జరు గుతున్నాయని ఆయన అన్నారు.పోర్ట్ నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకపోవడం తో పనులు వేగంగా జరు గుతుందని అన్నారు.పోర్ట్ నిర్మా ణానికి భూసేకరణ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లా మని అన్నారు. అనుకున్న సమయం కంటే ముందుగానే పనులు పూర్తవు తాయని ఎమ్మెల్యే పేర్ని నాని ఆశా భావం వ్యక్తం చేశారు

# బిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు




**హుజూరాబాద్** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని సింగాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల 2500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు, ఇంటర్నేషనల్ స్కూలు, వృద్ధులకు 4000 రూపాయల పింఛన్ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో జమ్మికుంట మండలం సైదాబాద్, అంకుషాపూర్ గ్రామాల చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 30 మంది పార్టీ లో చేరారు. అలాగే హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది కార్యకర్తలు, 11వ వార్డు మాజీ వార్డ్ మెంబర్ సుశీల ఆధ్వర్యంలో 20 మంది, హుజురాబాద్ మండలంలోని కాట్రాపల్లి గ్రామం చెందిన దాసరి ఐలయ్య ఆధ్వర్యంలో వివిధ చర్చిల పాస్టర్లు, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు, జమ్మికుంట మండల అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని సైదాబాద్, అంకుశాపూర్, తనుగుల, మాచనపల్లి గ్రామాల చెందిన సుమారు వందమంది కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని రవి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట ఆరవ వార్డు నెంబరు మారేపల్లి ప్రశాంత్ తో పాటు సుమారు 30 మంది కార్యకర్తలు, వంతడుపుల ఉప సర్పంచ్ మొగిలి, పాక సుధాకర్ ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆహ్వానించారు.

## మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రచారం



**నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ నియోజకవర్గం తెలకపల్లి మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామం, అనంతసాగర్ గ్రామాలలో గడప గడప కార్యక్రమంలో పాల్గొని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కుచ్చుకులా రాజేష్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడప తిరుగుతూనా డాక్టర్ మల్లు రవి మాజీ పార్లమెంట్ సభ్యులు టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గడపగడప కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి తెలకపల్లి జడ్పిటిసి నూనె సుమిత్ర బాలయ్య టిపిసిసి మెంబేర్ కొలన్ వలబ్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎండి హబీబ్ నాగర్ కర్నూల్ జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు తైలి శ్రీనివాసులు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ తెలకపల్లి మాజీ జడ్పిటిసి నారాయణ గౌడ్ తెలకపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హోటల్ యాదన్న మారేడు గోపాలు అనంతసాగర్ మాజీ సర్పంచ్ వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు

# అవకాశం ఇస్తే అందరికీ న్యాయం చేస్తా..




**కమాన్ పూర్** మంథని నియోజకవర్గం నుండి అవకాశం ఇస్తే అందరికీ సరైన న్యాయం చేస్తానని మంత్రి నియోజక వర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి సాగి అజిత్ రావు అన్నారు. ఈ మేరకు ఫార్వర్డ్ బ్లాక్ మేనిఫెస్టోను వివరించారు.మా పోరాటానికి మీ వోట్ ద్వారా బలపరచాలని కోరారు. మేనిఫెస్టోలో ఉచిత విద్య ...: (విద్య తో వ్యాపారం చేస్తున్న ప్రైవెట్ సంస్థలను పూర్తిగా నిర్మూలించడం ద్వారా ప్రభుత్వమే ఉచితంగా విద్యను అందరికి అందించాలి ...ప్రైవేట్ వ్యవస్థలు లేకుండా చేస్తేనే ప్రభుత్వం అందించే ఉచిత విద్యలో నాణ్యత పెరుగుతుంది అని ప్రజల విశ్వసనీయత ).ఉచిత వైద్యం : (వైద్యం తో వ్యాపారం చేస్తున్న ప్రైవెట్ సంస్థలను పూర్తిగా నిర్మూలించడం ద్వారా ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందరికి అందించాలి ...ప్రైవేట్ వ్యవస్థలు లేకుండా చేస్తేనే ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం నాణ్యత పెరుగుతుంది అని ప్రజల విశ్వసనీయత ).సత్వర న్యాయాం/ఉచిత న్యాయ సలహాలు : ఉచితంగా న్యాయాన్ని ప్రజలకు అందించటం .కోర్టు లలో కేసులు సాగదీత ధోరణితో సంవత్సరాలు గడపకుండా ఒక నిర్దిష్టమయిన సమయవ్యవధి లో కేసు లు పూర్తిచేసే విదంగా వ్యవస్థను రూపకల్పన చేయటం . వృద్ధులకు ,వికలాంగులకు ,వితంతువులకు న్యాయమయిన పెన్షన్ విధానం .

## శ్రీవారి ఆలయం నుండి శ్రీ పద్మావతి అమ్మవారికి సారె

**- రూ.2.5 కోట్ల విలువైన 5 కిలోల బంగారు కాసులమాల, యజ్ఞోపవీతం సమర్పణ**

**తిరుమల :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారె సమర్పించారు. ప్రతి ఏటా పంచమితీర్థం రోజున తిరుమల నుంచి సారె తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమలలో ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పంచమితీతం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా సారె ఊరేగింపు మొదలైందని తెలిపారు. ఈ సారె ఊరేగింపుగా కాలినడకన తిరుపతిలోని అలిపిరి, కోమలమ్మ సత్రం, తిరుచానూరు పసుపు మండపం మీదగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని చెప్పారు. తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు పద్మసరోవరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని టీటీడీ నియమనిష్టలతో, భక్తి శ్రద్ధలతో అద్భుతంగా నిర్వహిస్తోందని చెప్పారు. ఈవో ఏవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆలయం నుండి రూ.2.5 కోట్లు విలువైన 5 కిలోల బరువు గల బంగారు కాసులమాల, యజ్ఞోపవీతం అమ్మవారికి కానుకగా సమర్పిస్తున్నట్టు తెలియజేశారు. ముందుగా శ్రీవారి ఆలయంలో ఉదయం 2.30 నుండి పరిమళాన్ని(నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణంతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. ఈ సారెను గజాలపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగించి అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆభరణాలతో కూడిన శ్రీవారి సారెను జెఈవో వీరబ్రహ్మంకు అందజేశారు. అక్కడినుండి కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామాలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, లక్ష్మీపురం సర్కిల్, శిల్పారామం నుండి తిరుచానూరు పసుపు మండపం వద్దకు సారె చేరుకుంది. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాడవీధుల గుండా ప్రదక్షిణగా వెళ్లి పద్మపుష్కరిణిలో అమ్మవారికి సారె సమర్పించారు.

## సబ్ రిజిస్టర్ ఇంటిపై రెండవరోజు కొనసాగుతున్న ఏసీబీ సోదాలు



**గొల్లపూడి** ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ బాలాజీ సింగ్ ఇంటిపై రెండో రోజు శనివారం కుడా ఏసీబీ దాడులు కొనసాగాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ సింగ్ ఇంటిపై ఏసీబీ అధికారులు శుక్రవారం ప్రారంభమయిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం 7 గంటల నుండి రాత్రి పది గంటల వరకు సింగ్, మరియు ఆయన బంధువుల ఇంటి వద్ద ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. తిరిగి శనివారం ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాలు, పూర్తి సమాచారం మీడియం ముందు ఉంచుతామంటూ అధికారులు వెల్లడించారు......

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పి. వినయ్ కుమార్



**హైదరాబాద్** మాజీ కేంద్రమంత్రి శివశంకర్ తనయుడు వినయ్ కుమార్ శనివారం తాజ్ కృష్ణ హోటల్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే వినయ్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ.లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, దీపా దాస్ మూన్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ, కుసుమ కుమార్, కోదండరెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి తదితరులు అయనకు పార్టీలోకి ఆహ్వానం పలికారు.

## ఫ్లెక్సీలపై టీపీసీసీ మండిపాటు

**హైదరాబాద్** ఉద్యమ కారుల ఫోటోలు పెట్టి కాంగ్రెస్ ను బతకనీయకుండా బద్నామ్ చేయడమే బిఆరెస్ ముఖ్య ఉద్దేశ్యం అని టిఎస్ పిసిసి ప్రదాన కార్యదర్శి భూపతిరెడ్డి ఆరోపించారు. గండి మైసమ్మ చౌరస్తా నుండి శాపూర్ నగర్, కొంపల్లి నుండి బహదూర్ పల్లి వరకు ఉద్యమకారుల ఫో టోలతో కాంగ్రెస్ ను బద్నామ్ చేసే విదంగా ఫ్లెక్షీలు వెలిసాయి. ఉద్దమ కారులు చనిపోవడానికి కాంగ్రెస్ కారణం అని వెలిసిన పోస్టర్లకు..కాంగ్రెస్ నాయకులు కుత్బుల్లాపూర్ ఖీా కి తమ అభ్యంత రాని వెలిబుచ్చారు. వెంటనే వాటిని తొలగించి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ ఫైనల్ పోటీలు ప్రత్యక్ష ప్రసారం

**గుడివాడ** ఇండియా - ఆస్ట్రేలియా మధ్య జరిగే వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ ఫైనల్ పోటీలను గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేశామని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. క్రీడా అభిమానులు, క్రికెట్ ప్రేమికుల సౌలభ్యం కోసం స్టేడియం క్రీడా మైదానంలో భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి స్క్రీన్ల ద్వారా ఫైనల్ పోటీలను ప్రత్యక్ష ప్రసారం అయ్యేలా చర్యలు తీసుకున్నామని,ఈ అవకాశాన్ని గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాభిమానులు సద్వినియోగం చేసుకోవాలని పాలేటి చంటి, పర్వతనేని ఆనంద్ విజ్ఞప్తి చేశారు. కోట్లాదిమంది భారతీయుల ఆకాంక్షలే బలంగా భారత జట్టు ఫైనల్ పోటీల్లో విజయం సాధించి ప్రపంచ కప్ గెలుచుకోవాలని పాలేటి చంటి, పర్వతనేని ఆనంద్ మీడియా ప్రకటన ద్వారా ఆకాంక్షించారు.

# డిహైడ్రేషన్ గురయిన కవిత

**జగిత్యాల** డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైన కవిత విశ్రాంతి తీసుకునే క్రమంలో అక్కడ చిన్నారితో ముచ్చటించారు. దీనిపై కల్వకుంట్ల కవిత "ఎక్స్" లో స్పందిస్తూ ... "నేను ఆరోగ్యంగానే ఉన్నాను. చిన్నారితో కాసేపు ముచ్చటించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను" అని పేర్కొన్నారు. చిన్నారితో ముచ్చటిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురై కాసేపు విశ్రాంతి తీసుకున్న కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని యధావిధిగా కొనసాగించారు.

## టీడీపీ, జనసేన ధర్నా

**గాజువాక :** గాజువాక బిసి రోడ్ నుండి పెద గంట్యాడ వరకు టిడిపి జనసేన పార్టీలు కలిపి ధర్నా నిర్వహించాయి. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలని రాస్తా రోకో చేసారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందచేయడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర జనసేన పీఏసీ సభ్యులు కోన తాతారావు. టిడిపి మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# సింహాచలంలో ఉద్రిక్తత

**విశాఖ** సింహాచలంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బీఆర్టీఎస్ రోడ్డు విస్తరణలో పనులను స్థానికులు అడ్డుకున్నారు. కూల్చివేతల నేపథ్యంలో పోలీస్ అధికారులకు స్థానికకులకి మధ్య వాగ్వాదం జరిగింది. రోడ్డు విస్తరణలో అన్ని పోతే మేము బ్రతికేది ఎలాగా స్థానికులు అంటున్నారు. తీవ్ర ఉద్రిక్తతకు దారి తియ్యాడంతో ఘటన స్థలానికి భారీగా చేరుకున్న పోలీసులు ప్రజలను నియంత్రించారు.

## విజయ రమణారావుపై ఆరోపణలు అర్థరహితం

**పెద్దపల్లి** కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావుపై ఆరోపణలు అర్థరహితమని, మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావుకు మతిభ్రమించి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యలను బట్టి జోకర్ గా మారాడని పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య, మాజీ ఎంపీపీ సందనవేని సునీత, మాజీ జెడ్పీటీసీ యాట దివ్యా రెడ్డి అన్నారు. పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావును భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించేందుకు సిద్ధం కాగా ఓర్వలేకనే గోనె ప్రకాష్ రావు బ్రోకర్ గా మారాడని విమర్శించారు. విజయ రమణారావుకు విదేశాల్లో బ్యాంకు ఖాతాలున్నాయని నకీలీ పత్రాలు సృష్టించారని అన్నారు. ఆన్లైన్లో విదేశాల్లో ఎట్లా బ్యాంకు ఖాతాలు తెరుస్తారో స్పష్టం చేయాలని నిలదీశారు. ఫేక్ పత్రాలతో ఫన్నీ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఆధారాలుంటే నిరూపించాలని, మరోసారి ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సన్నాయి నొక్కులు నొక్కే గోనేకు ఆదాయం ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రజాహితం పేరుతో అవినీతిపై పోరాటం చేస్తామని చెప్పి స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై అరోపణలు చేసిన సోకాల్డ్ నాయకులు అదే పార్టీలో చేరి కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. ఫేక్ డాక్యుమెంట్ల సృష్టి ప్రజాహితం బ్యాచ్ పనేనని అనుమానం వ్యక్తం చేశారు. సమావేశంలో బూశనవేన సురేష్ గౌడ్, నూగిళ్ళ మల్లయ్య, బూతగడ్డ సంపత్, ఈర్ల స్వరూప, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డపల్లి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునికి మోటర్ పంపు విరాళం

**- దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ.**



**పాణ్యం** ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల త్రాగునీటి సౌకర్యార్థం మోటార్ పంపును భక్తులు శుక్రవారం విరాళంగా సమర్పించినట్లు దేవస్థానం ఈవో రామకృష్ణ తెలిపారు. బేతంచెర్ల పట్టణమునకు చెందిన కామిరెడ్డి సుబ్బారెడ్డి మనవరాలు కామిరెడ్డి సుష్మ కీర్తిశేషులు చదువుల సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం మనవడు నాగ రుద్రాన్స్ రెడ్డి శ్రీ స్వామి వారు వారి ఇంటి ఇలవేల్పు కావడంతో 2 ఊ.జా సింగల్ ఫేస్ 20 స్టేజ్ గల అఖీఎ పంపును పైపులు విరాళంగా అధికార సిబ్బంది అర్చకులకు అందజేశారని, వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది క్లర్క్ సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

**- పురందేశ్వరి**

**కొవ్వూరు** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి శనివారం పరామర్శించారు. పురందేశ్వరి మాట్లాడుతూ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ వేసి నిందితుల ను వెంటనే శిక్షించాలని.జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేస్తామని హోం మంత్రి తానేటి వనిత అనుచరుడికే ఇలా జరిగితే సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడి నుంచి వస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు నా బీసీలు నా మైనార్టీలు అంటూ సామాజికయాత్రలు చేస్తున్నారు.దళితుడైన మహేందర్ కు అన్యాయం జరిగితే ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేస్తుందని పురందేశ్వరి ఆరోపించారు.

# మహేందర్ మృతిని రాజకీయం చేస్తున్నారు

**కొవ్వూరు** కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు రూరల్ మండలం దొమ్మేరులో గత రెండు రోజులుగా జరిగిన పరిణామా లపై తనకు సంబంధం లేకపోయినా కొంతమంది మహేంద్ర మరణాన్ని స్వార్థ రాజకీయాలకు ఉపయో గించుకోవడం బాధాకరమని రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. దొమ్మేరు పరిణామాలన్నీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి వివరించామని, మహేంద్ర మరణంపై అన్ని వాస్తవాలు బయటకు వచ్చేలా తాను విచారణ కోరగా.. ముఖ్యమంత్రి సీఐడీ విచారణకు ఆదేశించా రని తానేటి వనిత వెల్లడించారు.దొమ్మేరులో మహేంద్ర మరణం, దానిపై తనను నిందించడం చాలా మనస్థా పానికి గురయ్యానని తెలిపారు. మహేంద్ర మరణంలో తాను ఏ విధంగా కారకులు అవుతానని ప్రశ్నించారు. తనపై వచ్చిన అభియో గాలపై ఇంకా ఆశ్చర్యంలోనే ఉన్నాన న్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో రాజకీ యంగా వైసీపీని ఎదుర్కొలేక తనపై, ప్రభుత్వం మీద, పార్టీ మీద జనసేన పార్టీ వాళ్లు రాజకీయ కుట్ర చేస్తు న్నారన్నారు. అమాయకులైన దళితులను ఉపయోగిం చుకుని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నా రు. దీనికి చెక్ పెట్టేందుకు సీఐడీ ఎంక్వైరీ ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు.

# బీజేపీని చూస్తే కేసీఆర్‌కు భయం

పార్టీ అభ్యర్థులకు ఓటు వేసినా వృథా అని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ పనులు సరిగ్గా చేశామని కేసీఆర్ చెప్పగలరా? అని బండి సంజయ్ నిలదీశారు. రాష్ట్రంలో ఫలానా పనులు చేశామని చెప్పడానికి కేసీఆర్ వద్ద ఏమీ లేదన్నారు. అందుకే బీజేపీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని విమర్శించారు. బీజేపీకి ప్రజల నుంచి వస్తోన్న ఆదరణ చూసి కేసీఆర్‌కు భయం పట్టుకుందన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబం వల్లే తెలంగాణ రాలేదని, ప్రజలందరి పోరాటం వల్లే వచ్చిందన్నారు. మెడికల్ కాలేజీల కోసం సీఎం కేసీఆర్ అప్లై కూడా చేయలేదని, దేశానికి 157 కాలేజీలు ఇచ్చిన ప్రధాని మోదీ, తెలంగాణకు ఒక్కటి కూడా ఎందుకివ్వలేదని కరీంనగర్ సభలో అడగడం సిగ్గు చేటని అన్నారు. మెడికల్ కాలేజీల కోసం కేంద్రానికి దరఖాస్తు కూడా పంపించని కేసీఆర్ వాటి గురించి మాట్లాడడానికి కూడా అర్హత లేదన్నారు. దరఖాస్తు చేసుకోకుండా విద్యార్థులను పరీక్షలకే హాజరు కానివ్వమని, అలాంటిది మెడికల్ కాలేజీలకు అప్లై కూడా చేసుకోకుండా కేసీఆర్ వాటి గురించి మాట్లాడడం దారుణమన్నారు. బీజేపీని నిత్యం తిట్టే పాలక పార్టీలున్న తమిళనాడుకు 11, బెంగాల్‌కు 7 మెడికల్ కాలేజీలు మంజూరైన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

### సీఎంకు సవాల్

కరీంనగర్ అభ్యర్థి గంగుల కమలాకరా లేక వినోద్ రావా? అనే సందేహం ప్రజల్లో ఉందన్నారు బండి సంజయ్. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ నిధులిచ్చింది కేంద్రమేననే విషయం కేసీఆర్‌కు సోయి లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కరీంనగర్, వరంగల్, జగిత్యాలతో పాటు తీగలగుట్టపల్లి ఆర్వోబీ, రైల్వే లైన్ నిధులన్నీ తానే తీసుకొచ్చానన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి ఫోజులు ఇచ్చారని మండిపడ్డారు. ఈ విషయంపై కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఏ ఒక్కరోజైనా కరీంనగర్ ప్రజల కోసం పోరాటాలు చేశారా.? అని నిలదీశారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని చెప్పారు. తనపై కేసీఆర్ 74 కేసులు పెట్టారని, ఏనాడూ తన భార్యా పిల్లలకు పూర్తి సమయం కేటాయించలేదని బండి సంజయ్ చెప్పారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడే వారిని, బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని కర్ణాటక నుంచి రైతులు, యువకులు తెలంగాణకు వచ్చి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ముథోల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి రామారావుపటేల్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాందేడ్ నుంచి నిర్మల్ వరకు రైలు సదుపాయం, పీజీ కళాశాల, ఆస్పత్రి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# సచివాలయం ఎందుకు

**హైదరాబాద్ :** సీఎం, మంత్రులు అందుబాటులో లేని సెక్రటేరియేట్ ఎందుకు..? అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నిక దొర తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతోన్న యుద్ధం అన్నారు. ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో భట్టి కార్నర్ మీటింగ్ లో పలువురు బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భట్టి తెలంగాణ సీఎం కావాలంటూ ఖానాపూర్ గ్రామస్తుల ఆకాంక్ష అని అన్నారు. జలగం వెంగళరావు తర్వాత ఖమ్మం జిల్లా నుంచి భట్టికే అవకాశం ఉందన్న ఖానాపూర్ వాసులు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిరలో ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చి పదేళ్లు కావస్తోన్నా.. సీఎం, మంత్రులు సెక్రటేరీయేట్టుకు రావడం లేదని అన్నారు. సీఎం, మంత్రులు అందుబాటులో లేని సెక్రటేరీయేట్ ఎందుకు..? అని ప్రశ్నించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు కుంగిపోతున్నాయని తెలిపారు. కాళేశ్వరం పేరుతో రూ. 1లక్ష కోట్లు.. మిషన్ భగీరథ పేరుతో రూ. 50 వేల కోట్లు నిరుపయోగం చేశారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడీ జరుగుతోందని మేం గొంతు చించుకుని అరిచాం.. గళమెత్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించుకోకుంటే రాష్ట్రానికే భవిష్యత్తే ఉండదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దించుదాం.. టీఆర్ఎస్ నేతలను దంచుదాం.. సంపదను ప్రజలకు పంచుదామన్నారు. ఇళ్ల స్థలం ఇవ్వనున్నాం.. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణ మాఫీ ఇస్తామన్నారు. రైతులకే కాదు.. రైతు కూలీలను ఆదుకునే పథకాలు మేనిఫెస్టోలో పెట్టామన్నారు. ప్రతేడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర ప్రధాన భూమిక పోషించబోతోందని అన్నారు. పారిశ్రామికంగా మధిర అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్న టీడీపీ, సీపీఐ పార్టీలకు ధన్యవాదాలు అన్నారు. ప్రజలకు మేం గాలి మాటలు చెప్పడం లేదు.. సంతకాలతో కూడిన గ్యారెంటీ కార్డు ఇస్తున్నామన్నారు. విభజన తర్వాత తెలంగాణకు వచ్చిన సంపద అంతా దొరల దగ్గరికే వెళ్లిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా పేదలు పేదలుగానే మిగిలిపోయారు.. అలిసిపోయారన్నారు.

నిరుద్యోగులు.. నిరుద్యోగులుగానే మిగిలిపోయారని తెలిపారు. దొరలపై పేదలు గెలవాలన్నారు. పేదలు గెలవాలంటే కాంగ్రెస్ గెలవడమే అని తెలిపారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. విద్యార్థుల కోసం రూ. 5 లక్షల క్రెడిట్ కార్డు ఇస్తామని తెలిపారు. విద్యార్థినులకు బ్యాటరీ స్కూటర్ పంపిణీ చేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించుకుందామని భట్టి తెలిపారు..

# హత్యకు నాకు సంబంధం లేదు

**కాకినాడ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో బొంత మహేంద్ర ఆత్మహత్యపై సీఐడీ విచారణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు హోంమంత్రి తానేటి వనిత తెలిపారు. మహేంద్ర మృతి అనంతరం జరిగిన పరిణామాలు తనను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయన్నారు. వైసీపీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తనపైన, ప్రభుత్వంపైన దురుద్దేశంతో బురదజల్లుతున్నారని మంత్రి విమర్శించారు. మంత్రి వనిత విలేకురుల సమావేశంలో మాట్లుడుతూ.. పెనకనమెట్టలో 13వ తేదీన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉండగా జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి భర్త పోసిబాబు ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. ఆయన సోదరుడి కుమారుడు మహేంద్రను పోలీసులు తీసుకెళ్లారని తనకు చెప్పారు, వెంటనే స్టేషన్‌కి ఫోన్ చేయించి మహేంద్రను ఇంటికి పంపమని సూచించినట్లు తెలిపారు. తన సూచనలతోనే మహేంద్రను పోలీసులు ఇంటికి పంపినట్లు వెల్లడించారు. మహేంద్ర పురుగుల మందు తాగినట్లు తర్వాత రోజు తనకు తెలిసిందని మంత్రి తానేటి వనిత చెప్పారు. మహేంద్ర చికిత్స పొందుతున్న ఆసుపత్రి వైద్యులతో మాట్లాడానని, తర్వాత విజయవాడ తీసుకెళ్లినట్లు ఎవరూ చెప్పలేదన్నారు. 15వ తేదీ ఉదయం ఏలూరు రేంజ్ డీఐజీ ఫోన్ చేసి మహేంద్ర మృతి విషయం చెప్పినట్లు వెల్లడించారు. మహేంద్ర కుటుంబం ఏమీ చెప్పకపోయినా తానే చొరవ తీసుకుని చేయగలిగిన సాయమంతా చేశానని అన్నారు. మహేంద్ర మృతదేహం చూడడానికి నేతలతో కలిసి వెళ్తుండగా కొందరు యువకులు మోటారు సైకిళ్లపై వచ్చి కాన్వాయ్‌పై రాళ్లు, సీసాలు, కర్రలతో దాడులు చేశారని మంత్రి చెప్పారు. తానేదో పోలీసుల్ని ఆర్డర్ చేసి మహేంద్రను ఇబ్బంది పెట్టినట్లు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. తూర్పు గోదావరి జిల్లా దొమ్మేరులో వైసీపీకి చెందిన ఓ ఫ్లెక్సీ చిరిగిపోయిన వివాదంలో, ఎస్సీ యువకుడు మహేంద్రను పొలం పనులు చేసుకుంటున్న సమయంలో పోలీసులు తీసుకెళ్లారు. తనకు ఈ వివాదంతో సంబంధం లేదని చెప్పినా, సాయంత్రం వరకూ స్టేషన్ లోనే ఉంచినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహేంద్ర అదే రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానిక ఆస్పత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ, మహేంద్ర బుధవారం రాత్రి మృతి చెందాడు.

దీంతో యువకుడు మృతదేహాన్ని పోలీసులు తెల్లవారుజామున దొమ్మేరు తీసుకురాగా, స్థానికులు నిరసన తెలిపారు. పోలీసుల తీరు వల్లే ఇలా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై రాళ్లు, సీసాలతో దాడికి దిగారు. ఈ క్రమంలో ఏఎస్సైకు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్యే అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు, జనసేన నాయకులు, ప్రజా సంఘాల నేతలు పరామర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# హ్యాట్రిక్ కొట్టి తీరతాం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తంచేశారు. పాలకుర్తిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఎర్రబెల్లి- టీవీ9తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఎంత మంది నడ్డాలు, మోదీలు వచ్చినా కేసీఆర్ మూడుసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కాకుండా అడ్డుకోలేరని అన్నారు. ఈసారి బీఆర్ఎస్‌కు 80 సీట్లు కచ్చితంగా వస్తాయన్నారు. ఎన్నికలకు సంబంధించి తన సర్వేలు, అంచనాలు ఎప్పుడు తప్పలేదని ఎర్రబెల్లి తెలిపారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ జరగనుండగా.. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. పోలింగ్‌కు మరో రెండు వారాలే మిగిలి ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి.

## సనత్ నగర్‌లో ఈసారి గెలిచేది 'టీఆర్ఎస్'

# బీఆర్ఎస్ కాదు



- తలసాని ఓడించండి సనత్ నగర్ ని కాపాడండి
- మంత్రి శ్రీనివాస్ యాదవ్ పై సారారపు శ్రీశైలం పోటీ
- 10 ఏళ్లు తలసాని మంత్రిగా ఉన్నా ప్రజలను పట్టించుకోలేదట
- తలసానికి డిపాజిట్ రాకుండా ఓడిస్తామంటున్న టీఆర్ఎస్ అభ్యర్థి
- సిలిండర్ గుర్తుకే ఓటేయాలని సారారపు శ్రీశైలం విజ్ఞప్తి




**సనత్ నగర్ ( ప్రశ్న న్యూస్ )** హైదరాబాద్ మహానగరంలో దాదాపు 10 ఏళ్లు మంత్రిగా చక్రం తిప్పిన సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఈసారి పెద్ద చిక్కే వచ్చి పడింది. ఈసారి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థితో పాటు టీఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఈ మేరకు ప్రచారంలోనూ సదరు అభ్యర్థి దూసుకెళ్తున్నారు.

### టీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీశైలం..

ఈసారి సనత్ నగర్' అసెంబ్లీకి టీఆర్ఎస్ – తెలంగాణ రాజ్య సమితి పార్టీ తరఫున అభ్యర్థిగా సారారపు శ్రీశైలం పోటీ చేయనున్నారు. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ ఓ వైపున జాతీయ స్థాయి పార్టీలు కాగా, బీఆర్ఎస్, టీఆర్ఎస్ మరోవైపున ప్రాంతీయ పార్టీలుగా పోటీలో ఉన్నాయి.

### 10 ఏళ్లుగా ప్రజల సమస్యలపై తలసానికి పూర్తి నిర్లక్ష్యం..

సినిమాటోగ్రఫీ శాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ, మత్స్యశాఖ మంత్రిగా సుమారుగా 10 ఏళ్ల పాటు మంత్రిగా కొనసాగిన తలసాని శ్రీనివాస్ యాదవ్, కనీసం నియోజకవర్గంలోని ప్రజలను పట్టించుకోలేదని, ఈ మేరకు వారి సమస్యలను వినకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని నియోజకవర్గంలో ఇప్పటికే ప్రతిపక్ష నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇక రాష్ట్ర మంత్రిగా పూర్తిగా విఫలం చెందారని తాను నిర్వహిస్తున్న శాఖలలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని కోట్ల సొమ్ము వెనుకేసుకున్నారని ఆరోపించారు. తాజాగా అదే సనత్ నగర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ నుంచి సారారపు శ్రీశైలం అదే మాట అంటున్నారు. ఫలితంగా ఈసారి గ్యాస్ సిలిండర్ గుర్తుకే తమ ఓటేసి సనత్ నగర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

### గెలిపిస్తే స్థానిక సమస్యలను పరిష్కరిస్తా : శ్రీశైలం

సనత్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, అక్కడి సమస్యలు తెలిసి, ఆయా సమస్యలను తీర్చగల నాయకులే శాసన సభ్యులే ప్రజాప్రతినిధులుగా గెలవాలని, ఈ మాటే ఓటర్లకు శ్రీశైలం విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే సనత్ నగర్‌లో నెలకొన్న స్థానిక సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యేగా మంత్రి గా విఫలమైన తలసాని ని ఓడించండి

సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ పూర్తిగా విఫలం చెందారని ఆయనను ఓడిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. తాను నిర్వహించే శాఖలను పూర్తిగా అష్టాదశ భావినీతిమయం చేశారని కోట్ల సొమ్ము వెనుకేసుకున్నారని ఆరోపించారు.

తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు అక్కడ పాట పాడడం బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కెసిఆర్ భజన చేయడం, ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం తలసానికి వెన్నతో విద్యగా మారిందన్నారు. ఇలాంటి స్వార్థ రాజకీయపరులను ప్రజలు కచ్చితంగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏపీలో ఇసుక డబ్బులు తాడేపల్లికి చేరుతున్నాయ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో అడ్డగోలుగా ఇసుక దందా సాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం బురిలంక రేవు వద్ద ఇసుక తవ్వకాలను బీజేపీ, జనసేన నేతలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి నర్సరీ రైతులు ఇసుక అక్రమాలను ఇరు పార్టీల నేతలకు వివరించారు. దశాబ్దాలుగా ఇలాంటి ఇసుక దందా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికైనా చెప్తే చంపేస్తాం, కాల్చిపారేస్తాం అనేలా బెదిరిస్తున్నారని వాపోయారు. బుర్ర లంకలో ఇసుక ర్యాంపుల్లో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని పురందేశ్వరి మండిపడ్డారు. నాలుగు ఐదు కిలో మీటర్ల మేర లారీలు క్యూ లైన్‌లో ప్రమాదకరంగా ఉన్నాయని ఆరోపించారు. వైసీపీ ఆగడాలకు కడియం నర్సరీ రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పర్యావరణ నిబంధనల ప్రకారం మిషనరీతో తవ్వకాలు జరుగుతున్నాయని.. దీనివల్ల ధవళేశ్వరం బ్యారేజ్ తో పాటు పర్యావరణానికి ముప్పు ఉందన్నారు. కంపెనీ పేరు లేకుండా బిల్స్ ఉన్నాయని, ఢిల్లీలో ఉన్న వారి పేరుతో ఇక్కడ తవ్వకాలు ఇల్లీగల్ గా జరుగుతున్నాయని ఆరోపించారు. ఆంధ్రాలో ఇసుక సరఫరా దోచుకో దాచుకో అన్న చందాన జరుగుతోందని మండిపడ్డారు. జేపీ సంస్థ ముసుగులో అడ్డగోలుగా ఇసుక దందా సాగిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీలో వచ్చే సొమ్మంతా తాడేపల్లికే వెళ్తోందన్నారు. నదీ గర్భంలో యంత్రాలతో తవ్వకాలు చేయొద్దన్న హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు మే నెలతో పూర్తి అయ్యాయి. నేటికీ ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతుండడం వైసీపీ ప్రభుత్వ దోపిడీకి అద్దం పడుతోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై మేము మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. రుజువులతో మేము మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పటం లేదన్నారు. జేపీ కంపెనీకి అనుమతి పూర్తయిందని పురందేశ్వరి అన్నారు. రూ.48 కోట్లకు ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. పర్మిట్లపై ఎవరి సంతకం లేదన్నారు. ఒకొక్క లారీకి 30 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇసుక అక్రమ తవ్వకాలపై సమాధానం చెప్పాలని పురందేశ్వరి తెలిపారు.

# ఆస్ట్రేలియాతో.. తస్మాత్ జాగ్రత్త

**ముంబై :** భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా పడిలేచిన కెరటంలా సాగి ఫైనల్‌కు చేరుకుంది. తొలి రెండు మ్యాచుల్లో ఘోర పరాజయాల నుంచి కోలుకుని ఆ తర్వాత వరుస విజయాలతో కంగారులు ఫైనల్‌కు చేరారు. ఫైనల్లో భారత జట్టు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా భారీ మూల్యం చెల్లించక తప్పదని రోహిత్ సేనను పలువురు మాజీ క్రికెటర్లు హెచ్చరిస్తున్నారు. పట్టువదలని విక్రమార్కుల్లా ఆఖరి వరకు పోరాడే ఆటగాళ్లున్న ఆస్ట్రేలియాతో పోటీ అంటే మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. **డేవిడ్ వార్నం** ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్.. ఆరంభంలోనే బౌలర్లపై ఎదురు దాడికి దిగి మ్యాచ్‌ను ఆస్ట్రేలియా వైపు తిప్పేస్తున్నాడు. బౌలర్ల లయను దెబ్బ తీయడంలో వార్నర్ ముందుంటాడు.

ఈ ప్రపంచకప్‌లో 10 మ్యాచుల్లో 528 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. వార్నర్‌ను ఎంత త్వరగా పెవిలియన్ చేరిస్తే టీమిండియా పని అంత సులువు అవుతుంది. **ట్రానిస్ హెడ్** సెంచరీ... వార్నర్‌తో సెమీ ఫైనల్లో ఓపెనర్ ట్రవిస్ హెడ్ బ్యాట్‌తోనే కాకుండా బంతితోనూ మెరిసి గెలుపులో కీలక పాత్ర పోషించాడు. గాయం కారణంగా ఆరంభంలో మ్యాచ్‌లకు దూరమైన ఓపెనర్‌గా హెడ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడతాడు. నిలబడ్డాడా బ్యాట్‌తో విధ్వంసం సృష్టిస్తాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ విధ్వంసం గుర్తుండే ఉంటుంది. తనదైన రోజున మ్యాచ్‌ను ఒంటిచేత్తో గెలిపించే సత్తా మ్యాక్స్‌వెల్‌కు ఉంది. ఇప్పటికే భీకర ఫామ్‌లో ఉన్న మ్యాక్స్‌వెల్ ఏ రోజున ఎలా ఆడతాడో చెప్పలేం. ఇతడిపైనా టీమిండియా కన్నేసి ఉంచాల్సిందే.

# ఎమ్మెల్యే మాగంటి అనుచరుడి వీరంగం

**హైదరాబాద్** జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్య అనుచరుడు మరోసారి తన రాక్షసత్వం చూపించాడు. అడిగినంత మామూళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ నేత, రౌడీ షీటర్ తన్ను చిరు వ్యాపారిపై దాడి చేసిన వీడియో కలకలం రేపింది. ఓ యువకుడ్ని కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసాడు. ప్రాదేహ పడుతున్నా బీఆర్ఎస్ నేత రౌడీషీటర్ తన్ను వదలలేదు. ఎన్నికలవేళ రౌడీషీటర్ తన్ను ను బైండోవర్ చేయకపోవడంపై పోలీసులపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వెంటనే నగర సిపి చర్యలు తీసుకోవాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# దారి దోపిడి దొంగలు అరెస్టు

**ఏలూరు** వట్లూరు హేలాపురి సిటీ వెంచర్ దగ్గర రాత్రి సమయం లో మోటార్ సైకిల్ పై వెళు తున్న వ్యక్తులను దారి కాచి అడ్డగించి వాళ్ళ కళ్ళల్లో కారం కొట్టి బంగారు ఆభరణాలు రెండు ఖరీదైన సెల్ ఫోన్ లను దొంగిలించిన ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేశామని ఏలూరు డి ఎస్ పి ఏ శ్రీనివాసులు తెలిపారు. ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశం లో డి ఎస్ పి వట్లూరు దారి దోపిడీ జరిగిన తీరు వివరించారు. ఈ నెల 11వ తేదీ రాత్రి 11గంటల సమయం లో ఓ పంక్షన్ కి మోటార్ సైకిల్.పై వెళుతున్న ఒక ఆడ మగ వ్యక్తులను తణుకు దగ్గర పాత ఊరు కి చెందిన నేతలు రాజేష్( 21) కృష్ణాజిల్లా నందివాడ మాల పెల్లికి చెందిన ఇలపర్తి.అబ్రాహాము( 38)అనే వ్యక్తులు ఆపి మా సెల్ ఫోన్ పడి పోయింది మీా సెల్ ఫోన్ లైట్ వేయండి వెతు కుతాము అని నమ్మబలికారు.

వారు లైట్ వేసి సెల్ ఫోన్ వెతుకుతున్న సమయం లో వారిపై దాడి చేసి అమ్మాయి మెడలో ఉన్న బంగారు గొలుసు.బంగారు బ్రాస్ లెట్ రెండు సెల్ ఫోన్ లు దొంగిలించారన్నారు. దీనిపై బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇరువురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ముద్దెల్లో ఒకరు తణుకు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో దొంగిలించిన ఒక మోటార్ సైకిల్ ని కూడా స్వాధీనం చేసుకున్నామని డి ఎస్ పి చెప్పారు .ముద్దాయిలు ఇద్దరూ బండి దొంగతనం కేసులో మండలి పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో కైకలూరు సబ్ జైల్ నుండి బెయిల్ పై ఈ నెల 10 వతేదీన రిలీజ్ అయ్యారని చెప్పారు

.నేతల రాజేష్ పై రెండు తెలుగు రాష్ట్రాలలో నంది వాడ.మండల్లి.తణుకు.కొవ్వూరు.కడియం .ధవళేశ్వరం.వరంగల్.భద్రాచలం.పోలీస్ స్టేషన్ లలో పలు దొంగతనాలపై కేసున్నాయన్నారు.ఈ ఇరువురి దొంగల కేసు దర్యాప్తులో త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ మణికుమార్.ఆయనకు సహకరించిన సబ్ ఇన్స్పెక్టర్ జి అజయ్ కుమార్.హెడ్ కానిస్టేబుల్ ఓంప్రకాశ్.సీతారామస్వామి.వై రాజేష్.సి హెచ్ ఇస్సాకు. డి రాజేంద్రప్రసాద్ లను జిల్లా ఎస్ పి డి మేరీ ప్రశాంతి అభినందించారు

# గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది

**నంద్యాల** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది' అనే కార్యక్రమంలో టిడిపి,జనసేన నంద్యాల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యచరణలో భాగంగా నంద్యాల నుండి కానాల వెళ్లే రహదారులు గుంతమయంగా మారడంతో మేము అభివృద్ధి చేసాము అంటూ ప్రగల్భాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ఎక్కడ వేశారో చెప్పాలని టీడీపి జనసేన నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ మహ్మద్, మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి,ముడియం కొండా రెడ్డి, ఎమ్మెల్సీ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, కౌన్సిలర్ నాగార్జున,జనసేన నాయకులు యదవల్లి విశ్వనాథ్,పిడికల సుధాకర్,సందీప్,పిచ్చికే రాజు,ఆకుల మల్లేష్,చందు,సుధారం బ్రదర్స్ మరియు వార్డ్ ఇంఛార్జిలు,గ్రామ నాయకులు తెలుగుదేశం,జనసేన కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపీలో పెరిగిన మద్యం ధరలు

## - వెంటనే అమలులోకి వచ్చిన నూతన రేట్లు

**విజయవాడ** ఏపీలో మద్యం ధరలు పెరిగాయి. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన రేట్లు వెంటనే అమలులోకి వచ్చాయి.క్వార్టర్పై రూ.10, ఫుల్ బాటిల్పై రూ.20, ఫారిన్ లిక్కర్ ధరలు 20% పెంచారు. రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ను రూపాయల నుంచి శాతాల్లోకి ప్రభుత్వం మార్చింది. ఏఆర్ఈటీ శ్లాబులు రూపాయల్లో ఉన్నందున అన్ని బ్రాండ్లపై సమానంగా పన్నులు లేవు. అన్నీ ఒకేలా ఉండటం కోసం నిర్ణీత ధర నుంచి ఏఆర్ఈటీని శాతాల్లోకి ఎక్సైజ్ శాఖ మార్చింది. ఐఎంఎఫ్ఎల్ కనీస ధర రూ.2,500లోపు ఉంటే దానిపై 250 శాతం, రూ.2,500 దాటితే 150 శాతం పెంచారు. బీరుపై 225 శాతం, వైన్పై 200 శాతం, ఫారిన్ లిక్కర్పై 75 శాతం ఏఆర్ఈటీ పెంచారు. ఒక ఫుల్ బాటిల్ ప్రస్తుతం రూ.570 ఉంటే రూ.590కి పెంచారు. మరో బ్రాండ్ క్వార్టర్ రూ.200 నుంచి రూ.210కి పెంచారు.

# సకల జనుల సౌభాగ్య తెలంగాణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరుతో బీజేపీ మేనిఫెస్టోను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. తెలంగాణ పర్యటనలో ఉన్న అమిత్ షా హైదరాబాద్ లో శనివారం రాత్రి 'మన మోదీ గ్యారెంటీ.. బీజేపీ భరోసా ' పేరుతో కీలక అంశాలను మేనిఫెస్టోలో ప్రకటించారు. ప్రధానంగా 10 అంశాల కార్యాచరణతో దీన్ని రూపొందించారు. బీజేపీ అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలను పొందు పరిచారు. బీసీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించారు. మహిళలకు 10 లక్షల ఉద్యోగాల కల్పన, ఈడబ్ల్యూఎస్ కోటాతో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను 6 నెలల్లో భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

### 10 అంశాలు కలిగిన సకల జనుల సౌభాగ్య తెలంగాణ 'మన మోదీ గ్యారెంటీ... బీజేపీ భరోసా' పేరుతో విడుదల చేసిన బీజేపీ మేనిఫెస్టోలో ముఖ్యాంశాలు

1. ప్రజలందరికీ సుపరిపాలన – సమర్థవంతమైన పాలన
– అవినీతిని ఉక్కుపాదంతో అణచివేయడం – ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా సబ్ కా సాథ్ – సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదంతో సుపరిపాలన
– బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నట్లుగా పెట్రోల్, డీజిల్ ధరలపై వ్యాట్‌ను తగ్గించి పెట్రో ఉత్పత్తుల ధరల తగ్గింపు
– ధరణి వ్యవస్థ స్థానంలో పారదర్శకమైన 'మీ భూమి' వ్యవస్థను తీసుకు వస్తాం
– కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక నోడల్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు
– తెలంగాణ గల్ఫ్ నివాసితుల సంక్షేమం కోసం ప్రత్యేక నోడల్ విభాగం ఏర్పాటు
2. వెనుకబడిన వర్గాల సాధికారత – అందరికీ సమానంగా చట్టం వర్తింపు
3. కూడు, గుడు – ఆహార భద్రత, నివాసం
4. రైతే రాజు – అన్నదాతలకు అందలం. విత్తనాల కొనుగోలుకు రూ.2500 ఇన్‌పుట్ అసిస్టెన్స్
5. నారీ శక్తి – మహిళల నేతృత్వంలో అభివృద్ధి. మహిళా రైతుల కోసం మహిళా రైతు కార్పోరేషన్. మహిళలకు 10 లక్షల వరకు ఉద్యోగాలు
6. యువ శక్తి – యూపీఎస్సీ తరహాలో గ్రూప్ 1, గ్రూప్ 2 నిర్వహణ. ఈడబ్ల్యూఎస్ కోటాతో సహా అన్ని నియామకాలు ఆరు నెలల్లో పూర్తి.
7. విద్యాశ్రీ – నాణ్యమైన విద్య. మండల కేంద్రాల్లో నోడల్ స్కూళ్ల ఏర్పాటు అన్ని ప్రయివేటు స్కూళ్ళలో ఫీజుల విధానంపై పర్యవేక్షణ.
8. వైద్యశ్రీ – నాణ్యమైన వైద్య సంరక్షణ. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రయివేటు ఆసుపత్రిల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం. జిల్లాస్థాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ప్రోత్సాహం.
9. సమ్మిళిత అభివృద్ధి – పరిశ్రమలు, మౌలికవసతులు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర సమీక్ష. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను రీయింబర్సుమెంట్స్.
10. వారసత్వం – సంస్కృతి, చరిత్ర. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినం. జాతీయస్థాయిలో సమ్మక్క – సారక్క జాతర ఉత్సవాలు. వృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్ర. ఉమ్మడి పౌర స్మృతి కోసం కమిటీ ఏర్పాటు. బైరాన్ పల్లి, పరకాల ఊచకోతలను స్మరించుకుంటూ అగస్ట్ 27న రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం.
– బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేయడం
– ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం.

కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే పథకాలు చక్కగా అమలవుతాయని అమిత్ షా అన్నారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో కాంగ్రెస్ సరిగ్గా వ్యవహరించలేదని, గతంలో వాజ్ పేయి ఛత్తీస్ గఢ్, ఝార?ండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఏర్పాటు చేసినా ఎలాంటి వివాదాలు లేవని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో తెలంగాణకు రూ.2.15 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. కరోనా సమయంలో దేశమంతా ఉచిత రేషన్ ఇచ్చామని, తెలుగు రాష్ట్రాలకు 3 వందే భారత్ రైళ్లు కేటాయించామని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్న ఆయన, ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగు పడిందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ చివరి అస్త్రంగా తెలంగాణ సెంటిమెంట్

ఉద్దేశపూర్వకంగానే ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రాంతీయ సెంటిమెంట్‌ను ఉపయోగిస్తున్నారని భావిస్తున్నారు.

### జాతీయ పార్టీగా మార్చి కాస్త హడావుడి చేసి మళ్లీ సైలెంట్ అయిన కేసీఆర్

టీఆరెస్ బీఆరెస్‌గా మారిన క్రమంలో పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించారు. పంజాబ్, ఢిల్లీ, బీహార్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లారు. అక్కడి అధికారంలో ఉన్న నేతలను, ప్రతిపక్ష నేతలను కలిశారు. జాతీయ స్థాయిలో చేయాల్సిన పనులపై చర్చించారు. రైతు ఉద్యమంలో చనిపోయిన పంజాబ్ రైతులకు, గల్వాన్ పోరులోని అమరుల కుటుంబాలకు చెక్కులు ఇచ్చారు. పార్టీ పేరు మార్చిన తర్వాత ఒడిషా, ఏపీలకు అధ్యక్షుల్ని ప్రకటించారు. మహారాష్ట్రపై కేంద్రీకరించిన కేసీఆర్ కొందరు నేతలను హైదరాబాద్‌కు పిలిపించి గులాబీ కండువాలు కప్పారు. మహారాష్ట్రలో దున్నేస్తామని కూడా కేసీఆర్ గట్టిగా ప్రచారం చేశారు. కానీ హఠాత్తుగా అసలు ఇతర రాష్ట్రాల్లో బీఆర్ఎస్ గురించి మాట్లాడటం లేదు. ఒడిషా బీఆర్ఎస్ చీఫ్ మళ్లీ కాంగ్రెస్ లో చేరిపోయారు. ఏపీ బీఆర్ఎస్ చీఫ్ ని తెలంగాణలో కనిపించకుండా ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడు పూర్తిగా తెలంగాణ వాదంతోనే ఎన్నికలకు వెళ్తున్నారు.

## హఠాత్తుగా కేసీఆర్‌లో మార్పు సెంటిమెంట్ లేకపోతే కష్టమవుతుందనేనా ?

జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తామని చెబుతూ టీఆరెస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు ముఖ్యమంత్రి కేసీఆర్. తెలంగాణ సాధన కోసం పుట్టిన పార్టీగా తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్‌గా మార్చడంతో చంపుకొన్నారని అప్పట్లోనే విమర్శలు వచ్చాయి.

వాటిని బీఆర్ఎస్ నాయకత్వం కొట్టిపారేసింది. కానీ ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీ అధినేతగానే మాట్లాడుతుండటంతో ఎన్నికల్లో గడ్డు పరిస్థితి ఏర్పడటమే కారణమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఎన్నికల ప్రచారసభల్లో మాట్లాడుతున్న కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ఇతర నాయకులు కాంగ్రెస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ అవి ఢిల్లీ పార్టీలని, ఆ పార్టీలకు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ఢిల్లీకి గులాములని మండిపడుతున్నారు. మళ్లీ తెలంగాణ వారికి గులాములుగా ఉండాలా.? సీల్డ్ కవర్ సీఎంలు కావాలా.? టూరిస్టులు కావాలా.? అని ప్రశ్నలు గుప్పిస్తుండటాన్ని పలువురు రాజకీయ విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు. 'బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని అంటున్నారు. మరి దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసమే బీఆర్ఎస్‌గా మార్చుతున్నామని చెప్పారు కదా అనే డౌట్ ను మాత్రం ఇక్కడ రానీయడం లేదు.

## కేసీఆర్ బలం గుర్తించారా.?

తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు పూర్తిగా రాష్ట్ర సాధన లక్ష్యంతో చేశారు. ఆ పార్టీకి కుల, మతాలకు అతీతమైన ఓటు బ్యాంక్ కేవలం తెలంగాణ వాదం మీదనే ఉంది. అవే ఆ పార్టీకి కవచ కుండలాలు. వాటిని తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా కాపాడుకుంటూ వస్తున్నారు. టీఆర్ఎస్ విజయాల్లో తెలంగాణ వాదానిదే అగ్రస్థానం.

ఆ పార్టీని బీఆర్ఎస్ గా మారుస్తున్నప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు . కేసీఆర్ తప్పు చేస్తున్నారని అనుకున్నారు. కానీ కేసీఆర్ ముందుకే వెళ్లారు. ఇప్పుడు ఎన్నికల్లో ఉన్న పరిస్థితుల్ని చూసినా. తర్వాత తన బలాన్ని తాను మళ్లీ తెచ్చుకోవాలని డిసైడయ్యి వ్యూహం మార్చినట్లుగా భావిస్తున్నారు.

### గెలిస్తే ఇతర రాష్ట్రాల్లో పర్యటించగలరా.?

తెలంగాణ సెంటిమెంట్ తో మరోసారి విజయం సాధిస్తే ఇతర రాష్ట్రాల్లో కేసీఆర్ ఆయా రాష్ట్రాలకు మేలు చేస్తామని చెప్పి రాజకీయాలు చేయగలరా అన్న సందేహం వస్తుంది. కానీ కేసీఆర్ అంటేనే తెలంగాణ అనే బ్రాండ్ ఉందని ఇతర రాష్ట్రాలు కూడా యాక్సెప్ట్ చేస్తాయని బీఆర్ఎస్ వర్గాలు ధీమాగా ఉన్నాయి.

మహారాష్ట్రలో భారీగా జరిగిన చేరికలే సాక్ష్యమంటున్నారు. మూడో సారి కేసీఆర్ గెలిస్తే ఎలా గెలిచారన్న సంగతిని మర్చిపోతారని దేశవ్యాప్తంగా ఆయనకు క్రేజ్ వస్తుందని నమ్ముతున్నారు. అదే జాతీయ పార్టీ విస్తరణకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# ఓటుకు రూ.10 వేలతో గెలవాలని చూస్తున్నారు

కాలనాగు వంటి వారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల భూములు మింగేందుకే కేసీఆర్ కామారెడ్డి వచ్చారని, రూ.200 కోట్లు ఖర్చు పెట్టి, రూ.2 వేల కోట్ల భూములను గుంజుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. మన భూములు మన చేతిలో ఉండాలంటే కేసీఆర్ గద్దె దిగాలని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగను ఓడించి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదాతల భూములు కాపాడేందుకు తాను కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నానని వివరించారు. ఇవి కామారెడ్డి భవిష్యత్తు మార్చే ఎన్నికలని పునరుద్ఘాటించారు.

### కేసీఆర్ ఓట్ల కోసం మాత్రమే వస్తారు

కామారెడ్డిలో గల్ఫ్, బీడీ కార్మికులు ఎక్కువగా ఉంటారని, పదేళ్లుగా గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'ఆనాడు రైతుల కోసం కల్లాల్లోకి కాంగ్రెస్ అంటూ భిక్కనూరు వచ్చి మీకోసం కొట్లాడా. వడగండ్ల వాన పడితే సీఎం కేసీఆర్ రాలేదు. రైతు గుండె ఆగిపోతే చూడడానికీ రాలేదు. మాచారెడ్డి రైతు లిబయ్య సచివాలయం ముందు ఉరేసుకుని చనిపోతే ఆదుకోలేదు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ రూ.లక్ష ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచింది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు రాని కేసీఆర్, నేడు ఓట్లు అడగడానికి మాత్రం వస్తున్నారు. 40 ఏళ్లుగా వివిధ పదవుల్లో ఉన్నా కేసీఆర్ కు కోనాపూర్ గుర్తు రాలేదు. ఇప్పుడు ఓట్ల కోసం గుర్తుకొచ్చిందా.?' అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

### 6 గ్యారెంటీలు అమలు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కచ్చితంగా 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని, వీటితో పాటు మేనిఫెస్టోలో పొందు పరిచిన హామీలను కూడా నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోసం కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలకు సూచించారు. గుంట భూమి కూడా గుంజుకోకుండా కంచె వేసి కాపాడుతానని చెప్పారు. 'ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5 లక్షలు అందిస్తాం. రైతులకు, కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు ప్రతి ఏటా రూ.12 వేలు అందిస్తాం' అని వివరించారు. గల్ఫ్ సంక్షేమ నిధి ద్వారా గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ప్రజలు ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# గవర్నర్ వర్సెస్ ప్రభుత్వం

కొన్ని రోజులుగా తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే సర్కార్ తీవ్ర ఆరోపణలు చేస్తూనే ఉంది. ఈ క్రమంలోనే ఎలాంటి కారణాలు చెప్పకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి తిప్పి పంపించిన బిల్లులకు తాజాగా అసెంబ్లీ మరోసారి ఆమోదం తెలిపింది. దీని కోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసిన స్టాలిన్ సర్కార్ గతంలో తీర్మానించిన 10 బిల్లులను ఏకగ్రీవంగా మరోసారి ఆమోదించింది. ఈ 10 బిల్లులలో 2020, 2023లో అసెంబ్లీ తీర్మానించిన రెండు చొప్పున బిల్లులు ఉన్నాయి. ఇక 2022 లోనే తమిళనాడు శాసనసభ ఆమోదించిన మరో 6 బిల్లులు కూడా ఉన్నాయి. ఇందులో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకంలో గవర్నర్ అధికారాలను తొలగించేలా తీసుకొచ్చిన తీర్మానం కూడా ఉండటం గమనార్హం. యూనివర్శిటీల వీసీలను రాష్ట్ర ప్రభుత్వమే నియమించేలా తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణలు చేస్తూ స్టాలిన్ ప్రభుత్వం ఆ బిల్లు తీసుకొచ్చింది.బిల్లులపై చర్చ సందర్భంగా సీఎం స్టాలిన్ గవర్నర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కారణాలు లేకుండా బిల్లులను అడ్డుకోవడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతోనే బిల్లులకు ఆమోదం తెలపకుండా గవర్నర్ వెనక్కి పంపారని ఇది అప్రజాస్వామికమని ప్రజా వ్యతిరేకమని స్టాలిన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వాలు లేని రాష్ట్రాల్లో గవర్నర్లను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను పెండింగ్‌లో ఉంచడంపై తమిళనాడు సర్కార్ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో గవర్నర్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 12 బిల్లులను పెండింగ్‌లో పెట్టడానికి సంబంధించి స్టాలిన్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి బిల్లులను మళ్లీ ఆమోదించడం గమనార్హం. నిత్యం ప్రభుత్వంపై గవర్నర్, గవర్నర్‌పై సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకోవడం సర్వసాధారణంగా మారింది. తెలంగాణ, తమిళనాడు, కేరళ, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం.

# ధరణి రద్దు చేస్తే పట్వారీ వ్యవస్థ

నెంబర్.1 స్థానంలో నిలిచిందని అన్నారు. ధరణి ఎత్తేస్తే దళారుల రాజ్యం వస్తుందన్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే బీఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం ఇస్తాం. సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.3 వేలు అందిస్తాం. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం.' వంటి హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

### ధరణిలో లోపాలు సరిచేస్తాం

అన్ని విధాలుగా ఆలోచించే రైతులకు మేలు చేసేలా 'ధరణి' పోర్టల్ తీసుకొచ్చామని, దీంతో దళారీ రాజ్యం పోయిందని కేటీఆర్ చెప్పారు. 'ధరణిలో కూడా కొన్ని ఇబ్బందులు ఉండొచ్చు. ఏవైనా చిన్న చిన్న ఇబ్బందులుంటే మంచిగా చేసుకుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా? ధరణి కూడా 90 శాతం మంచిగా ఉంది. ఆ 10 శాతం కూడా మంచిగా చేసుకుందాం.' అని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ రాకతో కామారెడ్డి అభివృద్ధి

సీఎం కేసీఆర్ తొలిసారి కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని, ఆయన వస్తే కామారెడ్డి రూపురేఖలే మారిపోతాయని, అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణపై కేసీఆర్ కు ఉన్న ప్రేమ ప్రధాని మోదీ, రాహుల్ కు ఉంటుందా.? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ఒక్క ఛాన్స్ అంటున్నారని, అవకాశం ఇచ్చినప్పుడు ఏం చేశారని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పాత సీసాలో కొత్త సారాలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎప్పటికైనా మనోడు మనోడు అవుతారని, మందోడు మందోడు అయితారని అన్నారు. మనోడిని గెలిపించుకుని రాష్ట్ర అభివృద్ధిని కొనసాగించుకుంటారో.? ఢిల్లీ వాళ్లను నెత్తిన పెట్టుకుంటారో.? ప్రజలు ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయం పండుగలా మారిందని, ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయని, రాబోయే ఏడాదిలో ఇక్కడి వరకూ తీసుకొచ్చే బాధ్యత తనదని కేటీఆర్ హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### వారికి అభివృద్ధి కనిపించడం లేదు

తెలంగాణలో అభివృద్ధి అందరికీ కనిపిస్తున్నా కాంగ్రెస్ వారికి కనిపించడం లేదని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఏ గ్రామంలో చూసినా వడ్ల రాశులే కనిపించాయని, కాంగ్రెస్ హయాంలో ఇలా జరిగిందా.? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశామని, గతంలో పెన్షన్లు రాకపోయినా ఎవరూ అడిగేవారు లేరని, నేటి పరిస్థితి అలా కాదని అన్నారు.కాంగ్రెస్‌పార్టీనేతలమాటలతో ఆగం కావొద్దని, అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని సూచించారు.

# బీజేపీ పతనానికి ఆయనే కారణం

ఫిర్యాదులు చేసినట్టుగా ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం తర్వాత బండి సంజయ్‌ను మార్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు రాములమ్మ. బీజేపీ తనను మోసం చేసిందని విజయశాంతి తెలిపారు. కేసీఆర్ అవినీతిని బయటపెడతామంటేనే గతంలో తాను బీజేపీలో చేరానని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్, బీజేపీ ఏకమయ్యాయంటూ విజయశాంతి కీలక ఆరోపణ చేశారు. అందుకే కాంగ్రెస్‌లో చేరాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని.. రాగానే కేసీఆర్ అంతు తేల్చుతామని అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం తనకు సొంతింటికి వచ్చినట్లుగా ఉందన్నారు. ఉద్యమ నాయకురాలిగా పార్లమెంట్‌లో తెలంగాణ కోసం కొట్లాడిన తనకు బీజేపీలో తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 25 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన తనకు పార్టీలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు బండి సంజయ్‌ని అధ్యక్షుడిగా తొలగించొద్దని తాను వారించినా ఎవరూ తన మాట వినలేదని విజయశాంతి చెప్పుకొచ్చారు. పైగా తనకు ప్రాధాన్యత ఇవ్వడం తగ్గించారని చెప్పుకొచ్చారు. కానీ తన లక్ష్యం కేసీఆర్ అవినీతిపై పోరాడటమేనని ప్రధాని మోదీపై నమ్మకంతోనే చివరి వరకు బీజేపీలో కొనసాగానని తెలిపారు. ఢిల్లీ నుంచి బీజేపీ నాయకులు తెలంగాణకు వచ్చి అవినీతి జరిగిందని చెప్తున్నా ఏమి చేయలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు విజయశాంతి. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ ఫ్యామిలీకి ఏటీఎం అని బీజేపీ నాయకులు చాలాసార్లు విమర్శించారని కానీ చర్యలు మాత్రం తీసుకోవటం లేదని రాములమ్మ తెలిపారు. దీంతో చేసేదేమీ లేక కేసీఆర్ కుటుంబ పాలనకు చెక్ పెట్టి అవినీతిని అంతం చేసేందుకు కాంగ్రెస్‌లో చేరానన్నారు. తాను డబ్బు, పదవులకు లొంగే వ్యక్తిని కాదని విజయశాంతి తేల్చి చెప్పారు. తనపై నమ్మకంతో ప్రచార ప్లానింగ్ కమిటీ చీఫ్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు ఇచ్చినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని విజయశాంతి వెల్లడించారు.

# కేసులతో ప్రతిపక్షాల కట్టడి

అని పలు రకాల కార్యక్రమాలతో క్రమంగా ప్రజల్లోకి వెళ్తున్నారు. అదే సమయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని ఓ విడత ప్రచారం చేశారు. పార్టీ నేతలకూ అసైన్ మెంట్ ఇచ్చారు. పార్టీ నేతలంతా ప్రజల్లోకి వెళ్తున్నారు. మరో వైపు నారా లోకేష్ పాదయాత్ర సాగుతోంది. కుప్పంలో ప్రారంభమైన యాత్ర.. ఓ చరిత్ర సృష్టించే దిశగా సాగుతోందన్న అభిప్రాయం టీడీపీ క్యాడర్ లో ఏర్పడింది. ఇలా టీడీపీ పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో రాజకీయ పర్యటనలో ఉన్న సమయంలోనే చంద్రబాబును కర్నూలులో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికీ ఆయన మధ్యంతర బెయిల్ పై ఉన్నారు. పూర్తి స్థాయి బెయిల్ రాలేదు. మరో వైపు వరుసగా ఆరు కేసులు నమోదు చేశారు. సుప్రీంకోర్టులో 17ఏ కేసు సానుకూలంగా వస్తే తప్ప చంద్రబాబుకు రిలీఫ్ లభించదు. వ్యతిరేకంగా వస్తే ఎన్ని కేసులు పెడితే అన్ని కేసుల్లో బెయిల్ కోసం ప్రయత్నించాలి. కానీ చంద్రబాబు ఎన్నికల సన్నాహాలు దెబ్బతీయడానికి ఎన్ని కేసులైనా పెట్టి అరెస్టులు చేస్తూనే ఉంటారన్న ప్రచారమూ జరుగుతోంది.

### చంద్రబాబు అరెస్ట్ తర్వాత జోరు పెంచిన వైసీపీ

మరో వైపు చంద్రబాబు అరెస్టు పరిణామాల వరకూ వైఎస్ఆర్‌సీపీ పెద్దగా ప్రోగ్రామ్స్ పెట్టుకోలేదు. సీఎం జగన్ పథకాల బటన్లు నొక్కేందుకు జిల్లాలకు వెళ్లినప్పుడు ఎన్నికల ప్రచారం తరహాలో ప్రసంగాలు చేయడం, గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యేలు, ఇంచార్జులు చేసే పర్యటనలు మినహా పెద్దగా కార్యక్రమాలు లేవు. చంద్రబాబు అరెస్టు తర్వాత టీడీపీ ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలు బ్రేక్ పడటంతో వైసీపీ అందుకుంది. బస్సు యాత్రలు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను ప్రకటించి అమలు చేస్తోంది. ఇంటింటికివెళ్తోంది. మరో వైపు సీఎం జగన్ వివిధ అబివృద్ధి పనుల పేరుతో నియోజకవర్గాల పర్యటనలకు వెళ్తున్నారు.

### టీడీపీని కట్టడి చేశారా.? లేక వ్యూహాత్మక తప్పిదం చేశారా.?

అయితే టీడీపీని కట్టడి చేయడానికి వారి ఎన్నికల సన్నాహాలు దెబ్బతీయడానికి వైసీపీ పన్నిన వ్యూహం టీడీపీకి మేలు చేసిందనే అభిప్రాయం ఎక్కువగా నిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా కావాల్సింది ప్రచారం. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుండి ప్రపంచంలో తెలుగు వారు ఉన్న ప్రతి దేశంలోనూ ఆయనకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నైల్లోనూ ప్రదర్శనలు జరిగాయి. యాభై రెండు రోజుల పాటు వీటిని కొనసాగిస్తూనే ఉన్నారు. చివరికి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత కూడా గచ్చిబౌలి స్టేడియంలో సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సర్ట్ నిర్వహించారు. నిజానికి చంద్రబాబు బయట ఉంటే సైబరాబాద్ ను నిర్మించానని పదే పదే చెప్పుకునేవారు. కానీ ఆయన జైల్లో ఉండటం వల్ల ఇలాంటి ప్రచారం ఐటీ ఉద్యోగులు చేశారు. చంద్రబాబు చేసిన మంచి పనులన్నీ ప్రజలకు తెలిసేలా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మధ్యంతర బెయిల్ వచ్చిన తర్వాత ఉండవల్లి నివాసానికి వెళ్లే ప్రతీ చోటా ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడి స్వాగతం పలికారు. దీంతో చంద్రబాబు కాన్వాయ్ చాలా నెమ్మదిగా సాగింది. ప్రజా స్పందన చూసి టీడీపీ నేతలు సంతోషపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ వల్ల టీడీపీకి మేలే జరిగిందని టీడీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తున్న సమయంలో టీడీపీకి మరింత మేలు చేసేలా పరిస్థితులు ఉన్నాయని టీడీపీ ఓ అంచనాకు వచ్చింది. వైసీపీలోనూ అదే అభిప్రాయం ఉంది. అందుకే సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఎన్నికలకు ముందు సింపతీ వచ్చేలా ఎందుకు అరెస్టులు చేస్తామని ప్రశ్నిస్తున్నారు. ఆయన ఉద్దేశం తమ ప్రమేయం లేకుండా అరెస్టు జరిగిందని చెప్పడమే. కానీ ప్రజలు ఎలా నమ్మగలరు.?

### చంద్రబాబుపై సానుభూతి వచ్చిందని రాజకీయ వర్గాల అంచనా

3 ఏళ్ల చంద్రబాబును ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయనను జైల్లోనే ఉంచి ఎన్నికలకు వెళ్లాలనుకున్నారని టీడీపీ విస్తృత ప్రచారం చేసింది. చంద్రబాబు సతీమణి నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్లారు ఈ మధ్య కాలంలో వైసీపీ మంత్రులు చేసిన వివాదాస్పద ప్రకటనలు, చంద్రబాబు మరణం, భువనేశ్వరి అరెస్టు అంటూ చేసిన ప్రకటనలను ప్రజల్లోకి తీసుకెళ్లి సానుభూతిని పెంచుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో పదేళు సీఎంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణలో ఆయన అధికారంలో లేక ఇరవై ఏళ్లు అయినా చంద్రబాబు ముద్ర కనిపించేలా చేసుకోగలిగారు. ఇదే విషయాన్ని బలంగా యువ ఓటర్ల దృష్టిలోకి తీసుకెళ్లగలిగారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇవన్నీ కలిపి చంద్రబాబుకు సానుభూతి వచ్చిందని చెబుతున్నారు.

### రాజకీయంగా పోరాడి ఉంటే ప్రజలు ఓటింగ్ ప్రయారిటీ అలాగే ఉండేదమో.?

టీడీపీ ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో అరెస్టు ఎపిసోడ్ వచ్చింది. నిజానికి చంద్రబాబు పర్యటనలు, పవన్ యాత్ర లోకేష్ యువగళం అన్నీ జరిగినా పూర్తిగా అది రాజకీయ పోరాటం అయ్యేది. ప్రజలు బేరీజు వేసుకుని ఎవరికి ఓటు వేయాలో డిసైడ్ చేసుకుంటారు. కానీ ఇక్కడ రాజకీయాలకు అతీతంగా ఇంకేదో జరిగింది. అది ఓటింగ్ ప్రయారిటీలోకి వస్తోంది. అక్కడే వైసీపీ వ్యూహాత్మక తప్పిదం చేసిందన్న అభిప్రాయం వినిపించడానికి కారణం అవుతోంది.

కాంగ్రెస్ అలా చేస్తే
ముక్కు నేలకు రాస్తా
పరిస్థితి కల్పించింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తారు. రైతు బంధు తీసేస్తారు.' అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

### బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలి

ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపామని, మరో పదేళ్లు పాలన ఇలాగే ఉంటే రైతులంతా బాగు పడతారని సీఎం కేసీఆర్ వివరించారు. సంపద పెరిగే కొద్దీ సంక్షేమ పథకాలు పెంచుకుంటూ పోతున్నామని అన్నారు. 'మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే పింఛన్లు క్రమంగా రూ.5 వేలకు పెంచుతాం. రాష్ట్రంలో వ్యవసాయాన్ని స్థిరీకరించాలని కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. నీటి తీరువా రద్దు చేశాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నాం. రైతు బంధు ఇస్తున్నాం. రూ.5 లక్షల రైతు బీమా ఇస్తున్నాం. రైతులు పండించిన పంట అంతా గ్రామాల్లోనే కొనుగోలు చేస్తున్నాం. ఇప్పుడిప్పుడే రైతుల ముఖాల్లో చిరునవ్వు చూస్తున్నాం.' అని కేసీఆర్ పేర్కొన్నారు.

### నన్ను చూస్తే వారికి భయం

రాష్ట్రంలో రైతులకు 24 గటల కరెంట్ ఇస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఇస్తామన్న 3 గంటల కరెంట్ కావాలో.? 24 గంటల ఉచిత కరెంట్ కావాలో.? ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని వెల్లడించారు. తనను చూసి కాంగ్రెస్, బీజేపీ భయపడుతున్నాయని, రాష్ట్రానికే పరిమితం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణలో తాను గెలిస్తే మహారాష్ట్రకు వెళ్తానని భయపడుతున్నారని, అందుకే బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటయ్యాయని ఆరోపించారు. తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగలా మార్చామని, పంజాబ్ ను తలదన్ని 3 కోట్ల ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ప్రజలు ఆలోచించి, వివేకంతో బీఆర్ఎస్ కు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.

# భారీగా నగదు పట్టివేత

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక దశకు చేరుకున్న వేళ పోలీసులు బందోబస్తును మరింత కఠినతరం చేశారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతోంది. ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తోన్న నగదును పోలీసులు సీజ్ చేస్తూ ఈ ఎన్నికల్లో డబ్బు పంపిణీకి చెక్ పెట్టేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. పోలీసులు ఇంతగా తనిఖీలు చేస్తున్నా కొంత మంది నేతలు మాత్రం పోలీసుల కళ్లుగప్పి నగదును తరలించే ప్రయత్నాలు చేస్తూ దొరికిపోతున్నారు. ఈ క్రమంలోనే భారీ ఎత్తున నగదు పట్టుబడటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని బండ్లగూడ అప్పా జంక్షన్ వద్ద అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే భారీగా నగదును పట్టుకున్నారు. ఒకదాని వెనుక ఒకటిగా వస్తున్న ఆరు కార్లలో సుమారు 6.5 కోట్ల నగదు పట్టుబడింది. పెద్ద పెద్ద బ్యాగుల్లో నోట్ల కట్టలు పట్టుబడగా ఆ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవటంతో ఆ మొత్తాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆరు కార్లలో తరలిస్తోన్న ఈ డబ్బు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేతదిగా భావిస్తున్నారు పోలీసులు. ఆ కీలక నేత మొదటి సారి అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేస్తున్నట్టుగా సమాచారం అందుతోంది. కార్లు, డబ్బుతో పాటు ఆ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆ డబ్బు ఎవరిదని, ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు అన్న విషయాలపై ఆరా తీస్తున్నారు. అయితే పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు తమ దగ్గరున్న అన్ని అస్త్రాలను ప్రయోగిస్తున్నారు. అందులో ముఖ్యంగా డబ్బు, మద్యం పంపిణీ అనే రెండు అస్త్రాలను గట్టిగానే వాడుతున్నారు. అయితే ఈ పంపిణీని అడ్డుకునేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అక్రమ నగదు ప్రవాహాన్ని అడ్డుకోలేకపోతున్నారు. పట్టుబడుతున్న డబ్బే ఇంతగా ఉంటే ఇక పోలీసుల కళ్లుగప్పి పంపిణీ చేస్తున్న నగదు ఇంకేంతగా ఉంటుందో అని.. జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు. కాగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 600 కోట్ల వరకు నగదు పట్టుబడటం గమనార్హం. ఇక ఎన్నికలు ముగిసే వరకు ఇంకెంత పట్టుబడుతుందో చూడాలి మరి.

# నా జీవితానికి అర్థం మీరు : నయనతార



లేడీ సూపర్ స్టార్ నయనతార నేడు తన 39వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా నయన్‌కు తోటి తారలు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా భర్త విఘ్నేష్ శివన్ కూడా నయన్‌కి స్పెషల్‌గా విషెస్ తెలిపారు. తనపై ఉన్న ప్రేమను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు. 'హ్యాపీ బర్త్‌డే నయనతార. లవ్ యూ మై ఉయిర్, ఉలగం. నా జీవితం యొక్క అందం, అర్థం మీరు.. మీ సంతోషమే' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో వీడియో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. సుమారు ఏడేళ్లపాటు ప్రేమలో ఉన్న నయనతార, విఘ్నేశ్ శివన్ పెద్దల అంగీకారంతో గతేడాది జూన్ 9వ తేదీన వివాహబంధంతో ఒక్కటయ్యారు. మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. పిల్లలకు ఉయిర్ రుద్రోనిల్ ఎన్ శివన్, ఉలగ్ దీవిక్ ఎన్ శివన్ అని నామకరణం కూడా చేశారు.

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటీమణుల్లో టాప్ ప్లేస్‌లో ఉంటుంది నయనతార . గ్లామరస్ పాత్రలు చేస్తూ.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటిస్తూ లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది. తాజాగా 'జవాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇక నేడు నయనతార పుట్టినరోజు. 1984 నవంబర్ 18న ముంబైలో పుట్టిన ఈ ముద్దుగుమ్మ.. నేటితో 38 ఏళ్లు పూర్తిచేసుకుని 39లోకి అడుగుపెట్టింది. కాగా.. నయన్ బర్త్‌డే సందర్భంగా పలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే.. నయన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అయితే బర్త్‌డే కానుకగా ఈ సినిమా నుంచి నయన్ కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.రి

ఈ పోస్టర్‌లో నయనతార ట్రేడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఇక వై నాట్ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్రన్, శశికాంత్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ముగ్గురి జీవితాలు క్రికెట్‌తో ఎలా ముడిపడ్డాయానేది ఈ సినిమా స్టోరీ అని మేకర్స్ వెల్లడించారు.

## కత్రీనాతో కలిసి డ్యాన్స్ చేసిన సల్మాన్



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ఫ్రాంఛైజీ సినిమాలకు క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇదే జోనర్‌లో వచ్చిన టైగర్ 3 మరోసారి ఈ క్రేజ్‌ను బాక్సాఫీస్‌ను రుచి చూపించింది. మనీశ్ శర్మ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం టైగర్ 3 . కత్రినాకైఫ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించిన టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిల్తుస్తోంది. ఇక సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోన్న నేపథ్యంలో ప్రేక్షకులు, అభిమాన లోకానికి ధన్యవాదాలు తెలియజేశాడు సల్మాన్ ఖాన్. ఈ నేపథ్యంలోనే టైగర్ టీమ్ అంతా ముంబయిలోని ఓ థియేటర్‌కు వెళ్లి సందడి చేసింది. ఇక అభిమానుల కోరిక మేరకు టైగర్ 3 సినిమాలోని ఒక పాటకు సల్మాన్ ఖాన్ ? కత్రినాకైఫ్ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. టైగర్ 3 ఇప్పటివరకు గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.30 కోట్లు వసూళ్లు రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.220 కోట్లకు పైగా.. ఓవర్సీస్ నుంచి 80 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. టైగర్ ఫ్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వచ్చిన సినిమా కావడం, అంచనాలకు టైగర్3 ఏ మాత్రం తగ్గకపోవడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యా చోప్రా తెరకెక్కించిన ఈ చిత్రానికి ప్రీతమ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## అవేవీ నన్ను బాధించలేవు - అలియాభట్



రణబీర్‌కి లిప్‌స్టిక్ నచ్చదు. నేను వేసుకుంటే కూడా ఊరుకోడు. తీసేయ్‌మని గొడవ చేస్తాడు. ఆ విషయాన్నే ఓ ఇంటర్వ్యూలో చెప్పాను. దానికి పెడార్థాలు తీస్తూ రణబీర్ నన్ను వేధిస్తున్నాడని ఏవేవో రాసేశారు. నిజానికి రణబీర్ చాలామంచి మనిషి. నన్ను చాలా బాగా చూసుకుంటాడు. నాపై రాసినా నేను బాధపడను. అవి నన్ను బాధించలేవుకూడా. కానీ తనపై రాశారు. అప్పుడు మాత్రం బాధ అనిపించింది' అని అలియాభట్ ఆవేదన వ్యక్తం చేసింది.

ఇటీవల ఆమె కరణ్‌జోహార్ టాక్‌షో 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో కరీనాకపూర్‌తో కలిసి పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–'చేతిలో ఫోన్ ఉన్న ప్రతివాడూ ప్రస్తుతం జర్నలిస్టే. రూమర్లు పుట్టిస్తూనే ఉంటారు. నేను సన్నగా మారటానికి, నా చర్మాన్ని తెల్లగా మార్చుకోటానికి కొన్ని సర్జరీలు చేయించుకున్నానంట. ఆమధ్య ఈ వార్త సోషల్‌మీడియాలో బాగా ట్రోల్ అయింది. ఇలాంటివి చదువుతూ రణబీర్, నేనూ ఇంట్లో మంచి టైంపాస్ చేస్తుంటాం. నిజంగా వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి' అంటూ చెప్పుకొచ్చింది అలియాభట్.

## సొంతంగా యూట్యూబ్ ప్రారంభించిన నాగచైతన్య

ఈ ఏడాది కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ప్రస్తుతం చందూమొండేటి దర్శకత్వంలో 23 సినిమాతో బిజీగా ఉన్నాడు. చైతూ ఓ వైపు ప్రొఫెషనల్‌గా బిజీగా ఉంటూనే.. మరోవైపు సొంతంగా యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించాడు.ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు తమకు సంబంధించిన విశేషాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటున్న విషయం తెలిసిందే. ఎక్స్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌తోపాటు యూట్యూబ్ ద్వారాను ప్రేక్షకులకు చేరువలో ఉంటున్నారు. వారికి సంబంధించిన చిత్ర ప్రమోషన్స్‌ను కూడా ఈ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి చైతూ వచ్చి చేరాడు. 'అక్కినేని నాగచైతన్య' పేరుతో ఛానల్‌ను రూపొందించి ఆయన.. అందులో శుక్రవారం ఓ వీడియో పోస్ట్ చేశాడు. యూట్యూబ్ ప్రపంచంలోకి అడుగుపెట్టానంటూ వెల్లడించాడు. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర జవాబులు ఇచ్చాడు. ఇందులో భాగంగా ఓ నెటిజన్ 'జుట్టు, గడ్డం పెంచడానికి కారణం తెలుసుకోవచ్చా..?' అని ప్రశ్నించాడు. దీనికి చైతూ బదులిస్తూ.. ఆరు నెలలుగా జాబ్ లేదని, ఇంట్లో ఖాళీగా ఉంటున్నట్లు చెప్పాడు. పనేంలేక జుట్టు, గడ్డం పెంచినట్లు సరదాగా సమాధానమిచ్చాడు.

ఆ తర్వాత తాను హీరోగా నటిస్తున్న చందూ మొండేటి తెరకెక్కించనున్న చిత్రం కోసం పెంచినట్లు క్లారిటీ ఇచ్చాడు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో చైతూ నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1 స్ట్రీమింగ్ కానుందని ఇప్పటికే అప్‌డేట్ వచ్చింది.



## ఆయన సలహాలు వింటా : మెహరీన్



'కృష్ణగాడి వీరప్రేమగాథ' సినిమాలో మెహరీన్‌ను చూసిన అందరూ కాజల్ చెల్లెలా? అనే అనుమానం వ్యక్తం చేశారు. బొద్దుగా, ముద్దుగా ఆ సినిమాలో చాలా అందంగా కనిపించింది మెహరీన్. ఆ తర్వాత ఏమైందో.. బొద్దుగా ఉంటే అవకాశాలు రావని ఎవరైనా చెప్పారేమో తెలియదు కానీ.. ఉన్నట్టుండి తగ్గిపోయి సన్నగా తయారైంది. ఓ దశలో జీరో సైజ్‌కి మారిపోయింది కూడా.

నిజానికి బొద్దుగా ఉన్నప్పుడున్న అందం సన్నబడ్డాక కనిపించడంలేదని చాలామంది అభిప్రాయపడ్డారు. ఇక రీసెంట్‌గా విడుదలైన 'స్పార్క్ లైఫ్' సినిమాలో మెహరీన్ అటు బొద్దుగా కాకుండా, ఇటు సన్నగా లేకుండా మధ్యస్థంగా ముద్దుగా కనిపించింది. ఇటీవలే ఆమె దర్శకుడు మారుతిని కలిసింది. మెహరీన్‌ను చూసిన మారుతీ.. 'ఇప్పుడు చాలా బావున్నావు. నా 'మంచిరోజులు వచ్చాయి' సినిమాలో చాలా సన్నగా ఉన్నావు. ఇదే మెయింటెయిన్ చెయ్' అన్నాడట. మారుతీ సలహాని పాటిస్తానని, ఇకనుంచి ఇదే లుక్‌ని మెయింటెయిన్ చేస్తానని అభిమానులకు మాట ఇచ్చేసింది మెహరీన్.

## ఇప్పటి వరకు అలాంటి సీన్స్ చేయలేదు



'తమిళంలో నేను పోలీస్ క్యారెక్టర్స్ చాలా చేశాను. కానీ తెలుగులో మాత్రం ఇదే మొదటిసారి. నా దృష్టిలో కథే హీరో. ఈ సినిమాలో పాత్రపరంగా చాలా కొత్తగా కనిపించే ప్రయత్నం చేశా' అని చెప్పింది వరలక్ష్మి శరత్‌కుమార్. ఆమె ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా నటించిన ఈ చిత్రానికి తేజ మార్ని దర్శకుడు. ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను, శ్రీకాంత్ పోలీస్ ఆఫీసర్స్ పాత్రల్లో కనిపిస్తాం. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది? రాజకీయ ఒత్తిళ్లు ఎలా ఉంటాయి? అనే ఆంశాలు ఆసక్తికరంగా ఉంటాయి. మలయాళ 'నాయట్టు'కి రీమేక్ అయినా తెలుగులో చాలా మార్పులు చేశారు. ఈ సినిమాలో స్మోకింగ్ చేయడం కాస్త ఇబ్బందిగా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలో అలాంటి సీన్స్ చేయలేదు. పాత్రపరంగా కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఏ జోనర్ కథలోనైనా నటించడానికి సిద్ధంగా ఉన్నా' అన్నారు.

# రథమెక్కిన అభిమానం, ఆనందంతో ఉప్పొంగిన మాధవరం

- బోయిన్ పల్లి డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం భారీ ర్యాలీ - మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఐదు వేల మందితో రోడ్ షో, ఒంటెలు,గుర్రాలు ర్యాలీ
- మహిళామణులు కోలాటం - ఆకర్షణీయంగా నిలిచింది - బోయిన్ పల్లి డివిజన్ రహదారులు గులాబీ రంగుతో నిండిపోయింది
- వారం రోజుల కసరత్తు,ర్యాలీ విజవంతంతో ఆనందంలో ముద్దం







**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కారు రావాలి సారు గెలువాలి అంటూ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది.కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణా రావు గెలుపుకోసం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఓల్డ్ బోయిన్ పల్లి 119 కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో 5వేల బైక్ లుతో నియోజకవర్గంలోనే అతి పెద్ద ర్యాలీని చేపట్టి ప్రజల్లో నమ్మకం కల్పించారు.నాగపూర్ హై వే ను ఆనుకొని ఉన్న ప్రియదర్శిని హెూటల్ నుండి రోడ్ షో ప్రారంభమై అలీ కాంప్లెక్స్ ఆఫీస్, మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ కార్పొరేటర్ ఇంటి నుండి హై టెన్షన్ రోడ్ కళింగ ఎక్లూవ్ ,ఆర్ ఆర్ నగర్ హెచ్ ఎల్ పార్క్ గౌరీ నగర్ పీవి ఎంక్లేవ్ టీచర్స్ కాలనీ భవాని నగర్ ఎల్బీనగర్ గంగపుత్ర కాలనీ ఎస్సీ బస్తి కొయ్యబస్తీ అస్మత్ పెట్ ఎస్సీ బస్తి వడ్డెర బస్తి చెరువు కట్టు మీదుగా అంజయ్య నగర్ అబ్రార్ నగర్ స్టార్ కేఫ్ బడా మజీద్ మోడల్ మార్కెట్ అంబేద్కర్ స్టాచ్యూ రమ్య నర్సింగ్ హెూమ్ బిఆరెఎస్ పార్టీ ఆఫీస్ వరకు పాదయాత్ర నిర్వహించారు.కూకట్ పల్లి అభివృద్ధి మాధవరం తోనే.కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇంటింటి ప్రచారం చేస్తూ స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఓటర్లకు గులాబీ బాస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పై వివరిస్తూ వారిలో చైతన్యం నింపారు. 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆకాశానంటేలా అభివృద్ధిచేసిందని కొనియాడారు. గులాబీ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి గెలుపుతో పాటు అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక రాజా రెడ్డి కాలనీ,గౌరీ నగర్, సమతా నగర్ లో ఇంటింటా పాదయాత్ర చేసి కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారావును గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ,మరోవైపు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ,గులాబీ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుచున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిన్ పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ నరేంద్ర గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కలన ర్సింగ్ రావు, బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రీ జంగయ్య, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు ఇజాజ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, తెలంగాణ ఉద్యమ మహిళా నాయకురాలు, బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు రాజేశ్వరి, బిఆరెఎస్ సినియర్ నాయకులుఏనుగుల తిరుపతి బోయిన్ పల్లి మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, జనరల్ సెక్రటరీ హరినాథ్ కూకుట్ పల్లి మార్కట్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత మల్లేష్ యాదవ్ మట్టి శ్రీనివాస్ జాంగిర్ కమల్ బాయ్ వాసు యాదవ్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కులం,బహుజన వాదంతో కమలం వికసిస్తుందా.?

- అభ్యర్థి కుటుంబపై భూ కబ్జా ఆరోపణలు - ఓటర్ల ను ప్రభావితం చేస్తాయా.?
- జగిత్యాల నియోజకవర్గంలో బిజెపికి ఎదురుగాలులు
- ఓటమి తప్పదంటున్న విశ్లేషకులు





**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ శాసన సభ అభ్యర్థిగా మొదటిసారిగా ముందుకొచ్చిన భోగ శ్రావణి ఆమెది రాజకీయా కుటుంబం ఆమె మామ వెంకటేశ్వర్లు పద్మశాలి జిల్లా నాయకులుగా ఉన్నారు, గత ఐదు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ లో చేరిన వెంకటేశ్వర్లు కుటుంబం, జగిత్యాల పురపాలక సంఘం చైర్మన్ రిజర్వేషన్ మహిళకు కేటాయించడంతోకోడలు శ్రావణిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి కౌన్సిలర్ గా గెలిపించి మున్సిపల్ చైర్మన్ ఇప్పించడం లో రాజకీయ చాతురతను ప్రదర్శించారు.కాలక్రమేణా వీరికి చైర్మన్ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్ తీరు పట్ల అసహనం ప్రదర్శిస్తూ తీరా శాసన సభ ఎన్నికలకు సంవత్సరం కాల పరిమితి ఉండడంతో ముందస్తు వ్యూహంతోనే సాలు దోరా సెలవు దొర అంటూ ఎమ్మెల్యే పై తిరుగుబాటు చేసిచైర్మన్ పదవి కి రాజీనామా చేసి పద్మశాలి, బీసీ ఆత్మాభిమానం అంటూ రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తెరలేపింది, అప్పుడు పలు సంఘాలు, పార్టీలు ఆమెకు మద్దతు తెలపడంతో వార్డు కౌన్సిలర్ నుండి మున్సిపల్ చైర్మన్ గా చైర్మన్ నుండి రాష్ట్రస్థాయి మహిళా నాయకురాలు గా వృద్ధి చెందారు, ఆమె వెనుక మామ రాజకీయ నైపుణ్యంతో పాటు,ఎంపీ అర్వింద్ ఎమ్మెల్యే సంజయ్ కి వ్యతిరేకులైన కొందరు దోరల బలం కూడ ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయిఇలా సాగిన ఆమె రాజకీయ ప్రయాణంలో కేవలం నెల కూడా తిరగకుండా భారతీయ జనతా పార్టీకి వెళ్లడం ఆ పార్టీలో ఎంపీ అర్వింద్ ఈటెల రాజేందర్ లాంటి వారికి అత్యంత సన్నిహితులుగా మారడంతో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ మెంబర్ స్థాయికి ఎదిగింది.బీసీ నినాదం ఎత్తుకున్న ఆమెకు బీసీల మరియు పద్మశాలి కుల బాంధవుల మద్దతు లభిస్తుందని తరాల నుండి పార్టీలో ఉంటున్న రవీందర్ రెడ్డి లాంటి వారిని సైతం కాదనిబిజెపి అధిష్టానం శ్రావణి ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది.

## పద్మశాలి కుల బలం ఆమెను గెలిపిస్తుందా.?

వాస్తవంగా క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పద్మశాలి కులస్తులు నిత్యం కష్టపడుతూ ఎదో పని చేస్తూ ఆర్థిక క్రమశిక్షణతో అందరితో స్నేహంగా ఉంటారు ఎక్కడ గర్వం అసలే ఉండదు వీరిలో వాస్తవానికి దగ్గరగా ఉండే ఈ సామాజిక వర్గం నాయకుల పనితీరును చూపిస్తే తప్ప కులం ప్రాతిపదికన నమ్మే పరిస్థితి లేదు
కానీ మీ ఆడబిడ్డ ను వస్తున్న ఓటు వేసి ఆశీర్వదించండి అంటున్న ఆమెకు పద్మశాల కుల అభిమానంతో 45%వరకు ఓట్లు కొల్లగొట్టే అవకాశం ఉంది.

## బీసీ రాగం ఫలిస్తుందా.?

నేను బహుజన బిడ్డను అంటూ బీసీల రాజ్యం రావాలంటూ ఎంపీ అర్వింద్ నేతృత్వం లో బీసీ ఓట్లు రాబట్టాలని కమలం పన్నినా పన్నాగం ఫలిస్తుందా అంటే కష్టమే,వాస్తవంగా బీసీ ఓట్లు పార్టీల వారీగా ఇప్పటికే విభజించ బడి ఉన్నాయి
బీసీల మద్దతు బాజపాకు కష్టాంగా నే కనిపిస్తుంది
కానీ బిఆర్ఎస్ మీద తీవ్రమైన వ్యతిరేకంగా ఉన్న ఓట్లు 25% భాజపా,కు 40% ఓట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి పడే అవకాశం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సంప్రదాయ ఓటింగ్ పక్కదారి..

వాస్తవంగా క్రమశిక్షణ కలిగిన భారతీయ జనతా పార్టీలో ఉన్న సాంప్రదాయ ఓటర్లు తటస్థంగా ఉంటారు కానీ కొత్త అభ్యర్థి,కొత్త నాయకుల తీరుతో బిజెపి సాంప్రదాయ ఓటింగ్ పక్కదారి పట్టే అవకాశం ఉంది.

## కబ్జాల ఆరోపణలు, కుటుంబ గొడవలు..

భూ కబ్జాల ఆరోపణలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భోగ శ్రావణి కుటుంబ సభ్యుల పైన అనేకం ఉన్నాయి భారతీయ జనతా పార్టీ నాయకులు గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఘటనలు ఉన్నాయి, కుటుంబ సభ్యులతో గొడవకు దిగి విదికేక్కినా సందర్భాలు కూడ విపక్షాల సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి.మున్సిపల్ నిధులలో కూడ అక్రమాలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమె తీరు పట్ల నియోజకవర్గ ప్రజలు సుముఖంగా మాత్రం లేరని ఓటమి తప్పదని ప్రతిపక్ష పార్టీల నాయకులు అంటున్నారు.ఎవరి వ్యూహం ఫలిస్తుందోఏ పార్టీ గెలుస్తుందో తెలువలి అంటే ఫలితాల వరకునిరీక్షించక తప్పదు.

# కశ్మీర్‌లో రెండు ఎన్‌కౌంటర్లు



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరు గురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లాలో రాత్రంతా భద్రతా బలగాలతో కొన సాగిన ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు ముష్కరులు హతం కాగా, రాజౌరీ జిల్లాలో మరొకరు మృతి చెందారు. కు ల్గాం జిల్లా నెహమా ప్రాంతంలోని సమ్నో గ్రామంలో అనుమానాస్పద కదలిక లపై అందిన సమాచా రం మేరకు గురువారం బలగాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి సోదాలు చేపట్టాయి. బలగాలపైకి ఉగ్ర వాదులు కాల్పులకు తెగబడటంతో ఎదురుకాల్పులు మొదలయ్యాయి. బలగాల దిగ్బంధనంలో చి క్కుకున్న ఉగ్రమూకలు రాత్రంతా కాల్పులు కొనసాగించాయి. ఉదయం కూడా కొనసాగిన కాల్పుల తో ఉగ్రవాదులు దాక్కున్న ఇంటికి నిప్పంటుకుంది. దీంతో, బయటకు వచ్చిన అయిదుగురూ బల గాల చేతుల్లో హతమయ్యారు. మొత్తం 18 గంటలపాటు ఎన్‌కౌంటర్ కొనసాగింది. మృతులను ల ష్కరే తోయిబాకు అనుబంధంగా ఉన్న పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్(పీఏఎఫ్ఎఫ్), ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)లకు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. వీరందరికీ వివిధ హింసా త్మక ఘటనలతో సంబంధముందని తెలిపారు. వీరి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నాలుగు ఏకే రైఫిళ్లు, రెండు పిస్టళ్లు, నాలుగు గ్రెనేడ్లు స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటన.. రాజౌరీ జిల్లా బుధాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెహ్రోటే ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన బలగాల పైకి ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పుల్లో గుర్తు తెలియని ఒక టెర్రరిస్టు హతమయ్యాడు. సంఘటనా ప్రాంతంలో ఏకే-47 రైఫిల్, మూడు గ్రెనేడ్లు లభించాయి. ఘటన అనంతరం ఆ ప్రాంతంలో సోదాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో తీరం దాటిన తుపాను



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం తుపానుగా బలపడింది. శుక్రవారం రాత్రి బంగ్లాదేశ్ తీరంలో ఖేపుపరాకు సమీపంలో తు పాను తీరం దాటిందని వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. శనివారానికి ఈ తుపాను బ లహీనపడుతుందన్నారు. నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో ఉన్న ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 3.1 కి.మీల ఎత్తు వరకు విస్తరించి ఉందన్నారు. దక్షిణ అండమాన్ వద్ద సముద్రం లో మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. వీటి ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే అయిదు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.

# హైదరాబాద్ నుంచి మరో నాలుగు నగరాలకు విమాన సర్వీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నుంచి మరో నాలుగు నగరాలకు విమాన స ర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సహకారంతో దేశీయ విమాన యాన సేవలను విస్తరించినట్లు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు తెలిపారు. వీటిలో మూడు నగరాలకు శుక్రవారం నుంచి (17వ తేదీ) సర్వీసులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ నుంచి అమృత్‌సర్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం రోజూ ఉదయం 07:30కి హైదరాబాద్ నుంచి బయల్దేరి 10.15కి అమృత్‌సర్‌కు చేరుకుంటుంది. ఇక లక్నో హైదరాబాద్ మధ్య వారానికి ఆరు సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన్ హైదరా బాద్ నుంచి మధ్యాహ్నం 2.30కి బయల్దేరి సాయంత్రం 4.35కి లక్నోకు చేరుకుంటుంది. అలాగే ఎ యిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతీరోజు సాయంత్రం 7.45 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి రా త్రి 9.30 గంటలకు కొచ్చిన్‌కు చేరుకుంటుంది. వంబర్ 28 నుంచి హైదరాబాద్- గ్వాలియర్ మధ్య వా రానికి మూడు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విమానం హైదరాబా ద్ నుంచి మధ్యా హ్నం 2.30కి బయల్దేరి సాయంత్రం 4.20కి గ్వాలియర్ చేరుకుంటుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588